# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 30, జనవరి 2026 16 పేజీలు




## లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

2 లో..






ర్యాలీలు డప్పు సప్పుల్లా తో నామినేషన్ కేంద్రాలకు రాక

# రెండో రోజు.. 483 నామినేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: రెండవ రోజు జగిత్యాల జిల్లాలో భారీగా నామినేషన్లు దాఖలు అయినాయి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కౌన్సిలర్ గా నామినేషన్ వేయడానికి రెండో రోజు గురువారం భారీగా తరలివచ్చి నామినేషన్లు వేశారు.కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు కొందరు ఆయా వార్డుల నుండి జన సమీకరణతో డప్పు చప్పుళ్ళ మధ్య ర్యాలీలు నిర్వహిస్తూ నామినేషన్ కేంద్రానికి తరలివచ్చారుజగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలు జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి లో ఉన్నాయి. జగిత్యాలా 50 వార్డులు ఉండగా

2 లో..



2 లో..

# నిబంధనల ప్రకారం.. నామినేషన్ ప్రక్రియ

### సందేహాలు హెల్ప్ డెస్క్ నివృత్తి చేయాలి

### కలెక్టర్ పమేలా సత్పతి

### నామినేషన్ కేంద్రాల పరిశీలన

కరీంనగర్,ప్రభాతవార్త: ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటిస్తూ నామినేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల అధికారులను ఆదేశించారు.గురువారంమున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయితో కలిసి పరిశీలించారు.

కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు సంబంధించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ వివరాలు ఆరా తీశారు.



2 లో..

# అధిక ధరల భారంతో సింగరేణికి కష్టమర్లు దూరం

ఉత్పత్తి-అమ్మకాల్లో క్షీణత..

విద్యుత్ ప్లాంట్లే చివరి ఆధారం

నాణ్యతపై విమర్శలు..

ప్రత్యామ్నాయాల వైపు జెన్కో, ఎన్టీపీసీ చూపు

గోదావరిఖని ,ప్రభాతవార్త: రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన సింగరేణి కొలియరీస్ కంపెనీ పరిస్థితి రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతోంది. బొగ్గు ఉత్పత్తి, అమ్మకాలు క్రమంగా తగ్గుతూ సంస్థ అధోముఖ పయనంలో ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్త గనులు ప్రారంభం కాకపోవడం, పాత గనుల్లో ఆశించిన స్థాయిలో ఉత్పత్తి పురోగతి లేకపోవడం, ధర-నాణ్యత

# రెండో రోజు జిల్లాలో భారీగా 483 నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి..)

ధర్మపురిలో 15 వార్డులు కోరుట్లలో 33 వార్డులు మెట్పల్లిలో 26 వార్డులు రైకల్లో 12 వార్డులు ఉన్నాయి .మున్సిపాలిటీలకు జరుగనున్న ఎన్నికలకు సంబంధించి రెండవ రోజుమున్సిపాలిటీల వారిగాధర్మపురి ,50 జగిత్యాల, 190కోరుట్ల 91మెట్ పెల్లి , 109రాయికల్ , 43అభ్యర్థులు నామినేషన్లు వేయగా మొత్తం నామినేషన్లు 483 దాఖలు అయినాయి. కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు ఆయా పార్టీల నుండి బీఫారాలు వస్తాయో రా ఓ అనుకుంటూ ఒక నామినేషన్ పార్టీ తరఫున ఇంకో నామినేషన్ ఇండిపెండెంట్గా చాలామంది రెండు నుండి మూడు నామినేషన్లు వేస్తున్నారు పార్టీ టికెట్ వస్తే బీమా అందజేసి పార్టీ గుర్తుతో పోటీ చేస్తామని అనడంతో పాటు పార్టీ టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ గానైనా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామంటూన్నారు .నామినేషన్లు భారీగా వేస్తున్నారు జిల్లాలో బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ మధ్య పోటీ ఉండడంతో పాటు అభ్యర్థులు ఎక్కువమంది టికెట్లు అడుగుతున్నారు కాంగ్రెస్ బిజెపిలలో టికెట్ రాకపోతే బి ఆర్ ఎస్ నుండి టికెట్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు . మున్సిపల్ ఎన్నికలలో ఒక్కొక్క వార్డు నుండి నలుగురు నుండి 8 మంది అభ్యర్థుల వరకు పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు అంతేకాకుండా డబ్బు ఖర్చు లలో ఎంతవరకు అయినా పెట్టడానికి అనేకమంది సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి ఒక్కొక్క వార్డులో ఒకటి నుండి ముగ్గురు వరకు టికెట్లు అడగడంతో ఎవరికి టికెట్ ఇవ్వాలని ప్రధాన పార్టీలకు తలనొప్పిగా మారింది. దీంతో వార్డులలో గెలుపు గుర్రాలకి టికెట్లు ఇవ్వాలని ఎవరికి వార్డులో గెలిచే అవకాశాలు ఉన్నాయని ఎంక్వయిరీ చేస్తున్నారు. టికెట్లు వచ్చినా రాకపోయినా ఇండిపెండెంట్ గానైనా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని పలువురు అభ్యర్థులు పేర్కొనడం దీంతో ప్రధాన పార్టీలలో ఎవరికి టికెట్ ఇవ్వాలో తెలియక సతమతవడుతున్నారు.

# నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి..)

ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా డివిజన్ స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి టీ పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.

మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షి ంచాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.

**కమాండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలన:**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలు, హెల్ప్ డెస్క్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ద్వారా ఎన్నికల సిబ్బంది విధులను పర్యవేక్షి ంచారు. కమాండ్ కంట్రోల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, షిఫ్టుల వారీగా 24 గంటలు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు.

**చొప్పదండి నామినేషన్ కేంద్రాల పరిశీలన:**

చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు స్పష్టంగా వివరించాలని తెలిపారు. చొప్పదండి వార్డు స్థానాలకు అప్పటివరకు దాఖలైన నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు నామినేషన్ పత్రాలను పరిశీలించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వాహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట చొప్పదండి మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఉన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**స్కానింగ్ కేంద్రాల పనితీరుపై పర్యవేక్షించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక ప్రసవాలు జరిగేలా కార్యాచరణ**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జిల్లా పరిధిలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. స్కానింగ్ సెంటర్లు, నూతన ప్రైవేట్ దవాఖానలకు అనుమతుల జారీ, నవజాత శిశు మరణాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ!!జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరుపై నిరంతరం పర్యవేక్షించాలని, భ్రూణ హత్యలు జర్గకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పీ సీ ఎన్ బీ యాక్ట్ సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. భ్రూణ హత్యలతో మగ, ఆడ పిల్లల లింగ నిష్పత్తిపై ప్రభావం చూపుతుందని తెలిపారు .ఆడ అయినా మగ అయినా ఒకటేనని, ఇద్దరూ సమానమేనని స్పష్టం చేశారు. స్కానింగ్ కేంద్రాల పనితీరుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే పరిణామాలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని ప్రైవేటు ఆసుపత్రుల రేడియాలజిస్ట్ లు, ల్యాబ్ టెక్నిషియన్లతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో నూతన ఆసుపత్రుల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని, ఆయా ఆసుపత్రులకు మున్సిపల్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య శాఖ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అన్ని అనుమతులు ఉన్న వాటికి నిబంధనల ప్రకారం అనుమతులు మంజూరు జారీ చేస్తామని తెలిపారు.

**నవజాత మరణాల జరగకుండా చర్యలు**

జిల్లాలో నవజాత మరణాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలో గత నాలుగు నెలల్లో జరిగిన నవజాత శిశువుల మరణాలపై సమీక్ష చేశారు. ఆయా శిశువుల తల్లి ఆరోగ్య పరిస్థితి, ఇంతకుముందు ఎందరు పిల్లలు ఉన్నారు. నవజాత శిశువుల మరణానికి కారణాలపై వివరాలు సేకరించారు. పిల్లల జననాల మధ్య కచ్చితంగా నిర్ణీత సమయం ఉండాలని, దీంతో తల్లి, పుట్టబోయే బిడ్డకు ఎంతో మేలని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో అవగాహన కల్పించాలని సూచించారు. నవజాత పిల్లల సంరక్షణ, పాలు పట్టించడం, మిగితా అంశాలపై బాలింతలు, కుటుంబ సభ్యులకు వివరించాలని తెలిపారు.

**సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి**

ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలపై విస్తృత అవగాహన కల్పించాలని, అత్యధికంగా ప్రసవాలు జరిగేలా తీసుకోవాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహిం చాలని,!!అత్యవసరమైన పక్షంలోనే సీ సెక్షన్ ఆపరేషన్లు చేయాలని అన్నారు. గర్భిణులు, !!బాలింతలు, !!నవజాత శిశువుల మరణాలు జిల్లాలో జరగకూడదని పేర్కొన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు,!!డాక్టర్లు,!!ఆశ కార్యకర్తలు నిత్యం గర్భిణులతో మాట్లాడాలని వారి కుటుంబ ఆరోగ్య చరిత్ర ఇతర వివరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్, డీఎస్పీ నాగేంద్రాచారి, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరెడ్డి, ఐఎంఏ ప్రెసిడెంట్ శోభారాణి, ఎన్జీఓ ప్రతినిధి భాస్కర్, ఆయా మండలాల వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.

# అధిక ధరల భారంతో సింగరేణికి కష్టమర్లు దూరం

(మొదటి పేజీ తరువాయి..)

అంశాలపై పెరుగుతున్న అసంతృప్తి సింగరేణి భవిష్యత్తుపై ప్రశ్నార్థకంగా మారింది.ఇప్పటికే అధిక బొగ్గు విక్రయ ధరల కారణంగా దాదాపు 20 పరిశ్రమలు సింగరేణి నుంచి కొనుగోళ్లు నిలిపివేయడం సంస్థకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఒకప్పుడు పరిశ్రమలకే ప్రధాన సరఫరాదారుగా ఉన్న సింగరేణి, ఇప్పుడు కేవలం విద్యుత్ ప్లాంట్లపై ఆధారపడాల్సిన పరిస్థితికి చేరుకుంది.

**పరిశ్రమలు తప్పుకోవడంతో ఆదాయానికి గండం**

సింగరేణి బొగ్గు ధరలు కోల్ ఇండియాతో పోలిస్తే కొన్ని గ్రేడ్లలో రెట్టింపు స్థాయిలో ఉండటంతో, ప్రైవేట్ పరిశ్రమలు ఒక్కొక్కటిగా సంస్థకు దూరమవుతున్నాయి. అధిక ధరలు చెల్లించినా తగిన నాణ్యత లభించడం లేదన్న అసంతృప్తి పరిశ్రమల వర్గాల్లో నెలకొంది. దీంతో సింగరేణి మార్కెట్ క్రమంగా కుదించుకుపోతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఒకప్పుడు రాష్ట్రంలోని సిమెంట్, స్టీల్, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు కీలకంగా ఉన్న సింగరేణి, ప్రస్తుతం ఆ మార్కెట్లను కోల్పోయి విద్యుత్ ప్లాంట్లకే పరిమితమైంది. అయితే అక్కడ కూడా పరిస్థితి భరోసానివ్వని విధంగా ఉంది.

**విద్యుత్ ప్లాంట్లకూ అధిక ధరల భారం**

ప్రస్తుతం సింగరేణికి ప్రధాన ఆదాయ వనరుగా విద్యుత్ ప్లాంట్లకు చేసే బొగ్గు సరఫరాలే ఉన్నాయి. అయితే ఈ ప్లాంట్ల యాజమాన్యాలు కూడా అధిక ధరల కారణంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖలో, సింగరేణి బొగ్గు ధరల వల్ల తమపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని స్పష్టం చేసింది.అదే విషయాన్ని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కి సమర్పించిన నివేదికలోనూ జెన్కో వివరించింది. సింగరేణి బొగ్గు ధరలు అధికంగా ఉండటమే తమ ప్లాంట్లలో విద్యుదుత్పత్తి వ్యయం పెరగడానికి ప్రధాన కారణమని పేర్కొంది. దీని ప్రభావం చివరకు వినియోగదారులపైనే పడే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**లక్ష్యాలకు దూరంగా ఉత్పత్తి**

సింగరేణి గణాంకాలు పరిశీలిస్తే పరిస్థితి మరింత స్పష్టమవుతుంది.202122 ఆర్థిక సంవత్సరంలో సంస్థ 65.53 మిలియన్ టన్నుల బొగ్గును రవాణా చేయగా, 202425 నాటికి అది 65.23 మిలియన్ టన్నులకు తగ్గింది. పెద్దగా తేడా లేదనిపించినా, ఈ కాలంలో ఉత్పత్తి పెరగాల్సిన స్థాయిలో తగ్గుదల కనిపించడమే ఆందోళన కలిగిస్తోంది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202526)లో ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు 9 నెలల్లో 51.47 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష ్యంగా పెట్టుకున్న సింగరేణి, వాస్తవంగా 43.73 మిలియన్ టన్నులే ఉత్పత్తి చేయగలిగింది. అమ్మకాలు కూడా 44.17 మిలియన్ టన్నులకే పరిమితమయ్యాయి.గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఉత్పత్తి 6.69 శాతం, అమ్మకాలు 4.35 శాతం తగ్గినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఇది సంస్థ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతోందన్న విమర్శలకు బలం చేకూరుస్తోంది.

**నాణ్యతపై జెన్కో ఫిర్యాదు**

ధరలతో పాటు నాణ్యత అంశంపైనా సింగరేణిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధిక ధరలు చెల్లిస్తున్నా నాణ్యమైన బొగ్గు సరఫరా కావడం లేదని జెన్కో సింగరేణికి లేఖ రాసినట్లు సమాచారం. నాసిరకం బొగ్గు కారణంగా ప్లాంట్లలో విద్యుదుత్పత్తి సామర్థ్యం తగ్గడమే కాకుండా, కాలుష్యం అధికంగా వెలువడుతోందని జెన్కో ఇంజినీర్లు తెలిపినట్లు సమాచారం.బొగ్గులో మట్టి, రాళ్ల శాతం అధికంగా ఉండటంతో బాయిలర్ల పనితీరు దెబ్బతింటోందని, నిర్వహణ ఖర్చులు పెరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది దీర్ఘకాలంలో ప్లాంట్ల సామర్థ్యాన్ని ప్రభావితం చేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**ఎన్టీపీసీ చూపు ప్రత్యామ్నాయాల వైపు**

సింగరేణి బొగ్గు ధరలపై జాతీయ స్థాయిలోనూ అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు సమాచారం. జాతీయ విద్యుదుత్పత్తి సంస్థ కూడా సింగరేణి ధరలు అధికంగా ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కోల్ ఇండియా లేదా మహానది కోల్ఫీల్డ్స్ నుంచి బొగ్గు సరఫరా చేసుకునే అవకాశాలను పరిశీలించాలని కేంద్ర బొగ్గు శాఖను ఎన్టీపీసీ కోరినట్లు తెలుస్తోంది.ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయ బొగ్గు ఉత్పత్తి సంస్థల సమావేశంలో సింగరేణి పనితీరు, నాణ్యతలేమి, అధిక ధరలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైనట్లు సమాచారం. ఇది సింగరేణికి మరింత ప్రతికూల సంకేతంగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.కొత్త గనుల లేమి.. భవిష్యత్తుపై అనిశ్చితిసింగరేణి ఎదుర్కొంటున్న మరో ప్రధాన సమస్య కొత్త గనుల ప్రారంభంలో జాప్యం. పాత గనుల్లో బొగ్గు నిల్వలు క్రమంగా తగ్గుతున్నా, వాటికి ప్రత్యామ్నాయంగా కొత్త గనులు ఆశించిన స్థాయిలో ప్రారంభం కావడం లేదు. దీంతో ఉత్పత్తి పెంచుకోవాలన్న లక్ష ్యం కేవలం కాగితాలకే పరిమితమవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.గనుల ఆధునీకరణ, యంత్రాల నవీకరణ, కార్మికుల నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై దృష్టి పెట్టకపోతే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ముందున్న సవాళ్లుకష్టమర్లు దూరమవుతుండటం, ఉత్పత్తి లక్ష్యాలు చేజారడం, ధర-నాణ్యతపై విమర్శలు పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణి ముందు పెద్ద సవాళ్లు నిలిచాయి. ధరలను సమీక్షి ంచి పోటీకి తగిన స్థాయిలో తీసుకురావడం, నాణ్యతను మెరుగుపరచడం, కొత్త గనులపై దృష్టి సారించకపోతే సంస్థ పరిస్థితి మరింత కఠినంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.రాష్ట్రానికి గర్వకారణమైన సింగరేణి మళ్లీ పుంజుకోవాలంటే తక్షణ సంస్కరణలు తప్పనిసరి అని, లేకపోతే విద్యుత్ ప్లాంట్లే చివరి ఆధారంగా మిగిలే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## రామగుండంలో పర్యటించిన ఎన్నికల అధికారులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా ఎన్నికల పరిశీలకులుగా నియమితులైన తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ డైరెక్టర్ కె. పద్మజా రాణి, జిల్లా ఆడిట్ అధికారి బి. సుజాత గురువారం రామగుండంలో పర్యటించారు. నగరంలోని పలు నామినేషన్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, పారదర్శకంగా ఎన్నికల



ప్రక్రియ సాగాలని అధికారులకు సూచించారు. వారి వెంట నగర పాలక సంస్థ పర్యావరణ ఇంజినీర్ మధుకర్‌తో పాటు ఇతర అధికారులు ఉన్నారు.

# అభ్యర్థుల సందేహాల నివృత్తికి హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

గోదావరిఖని ప్రభాతవార్త:

రానున్న నగరపాలక సంస్థ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సందేహాలను తక్షణమే నివృత్తి చేయాలనే ఉద్దేశంతో రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. నామినేషన్లు, ఎన్నికల నిబంధనలు, ఓటర్ల జాబితా, ప్రచార మార్గదర్శకాలు తదితర అంశాలపై అభ్యర్థులు ఎదుర్కొనే సందేహాలకు స్పష్టమైన సమాచారం అందించేందుకు అనుభవజ్ఞులైన అధికారులు, సిబ్బందిని హెల్ప్‌డెస్క్‌లో నియమించినట్లు వెల్లడించారు. హెల్ప్‌డెస్క్‌లో సేవలందించే అధికారులు వివరాలు ఇవీ కె. శ్రీనివాస్, టి.ఓ.టి – 9440493153జె. శ్రీనివాస్, టి.ఓ.టి (సపోర్ట్) – 9849550504ఎస్. అరుణ్ దీప్, అర్బన్ ప్లానర్ – 8019446108సి. హెచ్. స్వరూప్ చంద్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (రిజర్వ్) – 9440051625కె. సంతోష్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (రిజర్వ్) – 9490220656ఎన్నికల ప్రక్రియ సాఫీగా, పారదర్శకంగా సాగేందుకు ఈ హెల్ప్‌డెస్క్ ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## కాంగ్రెస్ 60వ డివిజన్ అభ్యర్థి నామినేషన్ దాఖలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ గౌరవ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశానుసారంగా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 60వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను అధికారికంగా దాఖలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో 60వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని అభ్యర్థికి సంఘీభావం తెలిపారు. పార్టీ జెండాలు, నినాదాలతో నామినేషన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

## మైనారిటీ నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

### -దరఖాస్తులకు ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త:

మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నరేష్ కుమార్ నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నిరుద్యోగ మైనారిటీ అభ్యర్థులకు అకౌంట్స్ అసిస్టెంట్ (టాలీ ఉపయోగించి), ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, డిజిటల్ మార్కెటింగ్ కోర్సుల్లో మూడు నెలలపాటు ఉచిత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన ముస్లిం, సిక్కు, జైన్, బౌద్ధ, పార్సీ మైనారిటీ అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు. దరఖాస్తుదారులు పదో తరగతి ఉత్తీర్ణులు అయి ఉండి, 18 నుంచి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని సూచించారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ఫిబ్రవరి 3వ తేదీ లోపు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లోని మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. కలెక్టరేట్ రూమ్ నంబర్-232లో దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు 08728-222266 నంబర్‌ను సంప్రదించవచ్చన్నారు.

### గోదావరిఖని సెంటర్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ

గోదావరిఖని గౌతమీ నగర్‌లోని అనైత్య ఎడ్యుకేషన్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా కూడా దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని సెంటర్ డైరెక్టర్ రోహిణి తెలిపారు. ఈ సెంటర్ గౌతమీ నగర్, కే.సి. పుల్లయ్య టెక్నో స్కూల్ సమీపంలో ఉందన్నారు. వివరాలకు 63029 57525 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ముక్కిన బియ్యం తిని గొర్రెల మృత్యువాత

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడ పల్లి గ్రామ శివారులో ముక్కిన బియ్యం తిని 55 గొర్రెలు మృత్యువాత పడ్డాయి, వేములవాడ రూరల్ మండలం రైస్ మిల్లులో కెమికల్ కలిపి ముక్కిపోయిన బియ్యాన్ని బయట పారబోయడంతో ఓ గొర్రెల మంద లోని గొర్రెలు బియ్యం బుక్కి 55 గొర్రెలు మృతి చెందగా మరో 60 గొర్రెలు అస్వస్థకు గురైన సంఘటన వేములవాడ రూరల్ మండలం లోని మర్రిపల్లి చందుర్తి మండలం మూడపల్లి గ్రామాల సరిహద్దులో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది, కథలాపూర్ మండలం తండ్రయాల, గంభీర్ పూర్ గ్రామాలకు చెందిన గొర్రెల కాపరులు వారం రోజుల క్రితం గొర్రెల మేత కోసం మూడపల్లి శివారులోని ఓ రైతు చేనులో గొర్రెల మందను నిలిపాడు. గురువారం రోజు మాదిరిగానే గొర్రెల మందను పంటచేన్లలో మేపుతుండగా , గ్రామ చివరలోని రైస్ మిల్ లో ముక్కిపోయిన బియ్యాన్ని బయట పారబోశారు. ఆ బియ్యం బుక్కిన గొర్రెలలో తాండ్రియాల గ్రామం చెందిన రాజమల్లయ్య కు చెందిన గొర్రెలు 35, గంభీర్ పూర్ గ్రామం కు చెందిన మల్లేశం, మహేష్ అనే గొర్రెల కాపర్ల కు చెందిన 15 గొర్రెలు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మరో 60 గొర్రెల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. బాధిత గొర్రెల కాపరులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## దశ దిన కర్మలో పాల్గొన్న నాయకులు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న మామ, లద్నాపూర్ గ్రామానికి చెందిన నరివేద్ది వెంకటి ఇటీవల మృతి చెందారు. గురువారం నిర్వహించిన ఆయన దశదినకర్మ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని, వెంకటి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకసప్తప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి యాదవ్‌తోపాటు గ్రామ సర్పంచ్ వనం రామచందర్ రావు, బందారి సదానందం, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మైనర్ బాలికపై అత్యాచారం

### -పోక్సో కేసు నమోదు

బుగ్గారం ప్రభాతవార్త:

బుగ్గారం మండలం ఒక గ్రామంలో 59 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి అదే గ్రామానికి చెందిన 7 సంవత్సరాల బాలిక పై అత్యాచారం చేయగా బాలిక తల్లి ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుడి పైన పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బుగ్గారం ఎస్సై జి సతీష్ తెలిపారు.

## గుండెపోటుతో సింగరేణి కార్మికుడు మృతి

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం నాగెపల్లి గ్రామానికి చెందిన కలవేన శ్రీనివాస్ (52) అనే సింగరేణి కార్మికుడు గుండెపోటుతో గురువారం తెల్లవారుజామునకు మృతి చెందాడు. మృతుడు శ్రీనివాస్ సింగరేణి భూపాలపల్లి డివిజన్‌లో ఎస్ అండ్‌పి పి సి సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శ్రీనివాస్ భూపాలపల్లి నుండి తమ స్వగ్రామమైన నాగెపల్లి గ్రామానికి సమ్మక్క సారక్క దేవుడిని దర్శించుకోవడానికి రాగా తెల్లవారుజామున అస్వస్థకు గురయ్యాడు. దీంతో అతన్ని సెంటనరీ కాలనీ డిస్పెన్సరీకి తరలించారు. అప్పటికే శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.

## జాబితాపూర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### పలువురు మహిళలకు తీవ్ర గాయాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామం వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా దూసుకొచ్చిన ఒక గుర్తు తెలియని కారు, ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న పలువురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. అతివేగంగా వచ్చిన కారు ఆటోను వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడింది. ప్రమాదానికి కారణమైన కారు ఆపకుండా వేగంగా వెళ్ళిపోయిందని ప్రమాదానికి గురైన బాధితులు గొల్లపల్లి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు క్షతగాత్రులను రక్షించి, వెంటనే చికిత్స నిమిత్తం జగిత్యాల జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరు మహిళల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సమ్మక్క..సారలమ్మ ఆగమనం

కాల్వ శ్రీరాంపూర్- ప్రభాతవార్త:



మండలంలోని మిర్జంపేట ,పెగడపల్లి, పెద్ద రాతుపల్లి గ్రామాలలో సమ్మక్క సారలమ్మ కొయ్య పూజారులు చప్పుల శివశక్తుల పూనకాలు భక్తుల కోలా ఆలం మధ్య సమ్మక్క గురువారం రాత్రి గద్దెకు చేరింది సమ్మక్క గద్దకు రావడంతోటి భక్తులు మొక్కు చెల్లించారు మిర్జంపేట లో ఉన్న సమ్మక్క సారలమ్మ జాతరకు అధిక సంఖ్యలు సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఎస్ వెంకటేష్ సిబ్బంది తో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నేడు చందుర్తిలో సీఎం కప్ క్రీడా పోటీలు

చందుర్తి ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు చందుర్తి ఎంపీడీవో రాధ తెలిపారు. ఈనెల 30,31వ తేదీల్లో క్రీడ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఈ క్రీడా పోటీలలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో రాధ, మండల విద్యాధికారి వినయ్ కుమార్ లు తెలిపారు,

# బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో బిజెపి విజయ శంఖారావం సంకల్ప సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. జనవరి 30 శుక్రవారం రోజున జగిత్యాల కొత్త బస్టాండ్ సమీపంలో గటౌన్ హాల్ లో నిర్వహిస్తున్నామన్నారు. జగిత్యాల పట్టణ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండడంతో జగిత్యాల మున్సిపాలిటీ తో సహా జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలను బిజెపి కైవసం చేసుకోవడం కోసం ఇట్టి సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు ఆత్మీయ అతిథిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ గారు హాజరు కానున్నారు కాబట్టి జిల్లాలోని బిజెపి కార్యకర్తలు, శ్రేయోభిలాషులు సానుభూతి పరులు అందరూ భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు



డాక్టర్ భోగ శ్రావణి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నలువల తిరుపతి, వడ్డేపల్లి శ్రీనివాసన్, పిల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు హనుమండ్ల కృష్ణ హరి, బొడ్డు పెద్ద గంగారం, మ్యాదరి అశోక్, తుకారాం గౌడ్, జిల్లా కార్యదర్శులు పాత రమేష్, పీసు రాజేందర్, జిల్లా కోశాధికారి సుంకేట దశరథ రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, మీడియా కన్వీనర్ భూమి రమణ, సోషల్ మీడియా ఇంచార్జ్ సుంచు సురేష్, సీనియర్ నాయకులు రాగిళ్ల సత్యనారాయణ, మరి పెల్లి సత్యం, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, మండల అధ్యక్షులు ఇట్నేని రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, ఆముదరాజు, మహిళా నాయకులు దురుశెట్టి మమత, పుష్ప రెడ్డి, మధురిమ తదితరులు పాల్గొన్నారు.

## కొలనురులో సమ్మక్కను గద్దెకు తీసుకొచ్చిన కొయ్యి పూజారులు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కొలనూరు గుట్టలలో 52 సంవత్సరాల క్రితం సమ్మక్క సారలమ్మ వ్యవస్థాపకులు గంధంరాజు వెంకటేశ్వరావు ఈ సమ్మక్క సారలమ్మ జాతరకు సుమారు 52 సంవత్సరముల చరిత్ర ఉంది జాతర సందర్భంగా జాతర పరిసర ప్రాంతాలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న తహశీల్దార్ దీరజుకుమార్ ఎస్సై దికొండ రమేష్ గురువారం భక్తుల కోలహాల మధ్య ధనగుట్ట నుండి సమ్మక్క ను కొయ్య పూజారులు డప్పు చప్పులతో శివసత్తి పునకాలతో గద్దెకు తీసుకొచ్చినారు గురువారం సాయంత్రం భక్తులు ప్రజల నాయకుల కొలహాల మధ్య డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా బయలుదేరి ధన గుట్ట నుండి కొయ్య పూజారులు సమ్మక్కను గద్దెకు తీసుకొచ్చినారు గద్దెలపై సమ్మక్క సారలమ్మ వనదేవతలు కొలువుదీరినారు గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క సారలమ్మను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు భక్తులు అంగరంగ వైభవంగా సమ్మక్క సారలమ్మను దర్శించుకుని ఎత్తు బంగారాలతో మొక్కులు చెల్లించుకుంటున్నారు జాతర నలు దిక్కుల లైటింగ్స్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు సమ్మక్క సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రమేష్ పోలీసు బందోబస్తు పగడ్బందీగా ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పచ్లు నాయకులు భక్తులు కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ వనదేవతలు గద్దెలపైకి భక్తుల మొక్కులు..

### -నిలువెత్తు బంగారం అబ్బాపూర్‌లో వెల్లువెత్తిన భక్తజనం

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో గురువారం పోచమ్మ గుట్ట ఆధ్యాత్మిక కోలాహలంతో మారుమోగింది. కోయ పూజారులు అత్యంత భక్తిశ్రద్ధలతో సమ్మక్క తల్లిని గద్దెపైకి తీసుకురావడంతో ఈ ప్రాంతమంతా మేడారం జాతరను తలపించేలా జనసంద్రమైంది. డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాల మధ్య అమ్మవారిని ప్రతిష్టించగా, భక్తులు క్యూలైన్లలో నిలబడి పసుపు, కుంకుమ, కొబ్బరికాయలతో పాటు తమ నిలువెత్తు బంగారాన్ని (బెల్లం) భక్తులు మొక్కలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ కమిటీ చైర్మన్ పసునూటి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ అమరాజీ మమత రాజ్ కుమార్, అమరగాని ప్రదీప్ కుమార్, సభ్యులు మల్లారెడ్డి, చంద్రయ్య, ధర్మయ్య, మల్లేశం గౌడ్, రాజేశం, గ్రామ ప్రజలు వార్డు సభ్యులు, నాయకులు కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## నూతన కార్యావర్గానికి ఘన సన్మానం

జూలపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయితీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు, సర్పంచ్ తొగరు శ్రీనివాస్ గ్రామానికి సంబందించిన ముదిరాజ్ కులస్తుల కుల సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు పెసరు రమేష్, డైరెక్టర్స్ బొజ్జ మల్లయ్య, బొజ్జ పెద్దులు, పెసరు కోటయ్య, గుర్రం లక్ష్మి నర్సయ్య, గ్రామ పంచాయితీ ఆవరణంలో శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కుల పెద్దమనుషులను సత్కరించడం ఈ అవకాశం రావడం గొప్ప అదృష్టమని ఈ అవకాశన్ని సద్వినియోగ పరచుకుని కులం మెప్పు పొందేవిదంగా పని చేయాలనీ కార్యవర్గాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జెల్ల కనుకయ్య, వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్, పెసరు లచ్చయ్య, కళ్ళేపెల్లి పోచాలు, కళ్ళేపెల్లి మహేందర్, గ్రామస్తులు రంగు రాజ్ కుమార్, బుర్ర మహేష్, నల్లల నరేష్, బైరి ఎల్లయ్య, సంకెండ్ల చెంద్రయ్య, కళ్లెపెల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## పెంచికల్ పేట్‌లో గద్దెనెక్కిన సమ్మక్క సారక్క

రామగిరి, ప్రభాతవార్త:



మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో నిర్వహిస్తున్న వన దేవత జాతర మహోత్సవంలో భాగంగా గురువారం సమ్మక్క గద్దెనెక్కింది. డప్పు చప్పుల్లు.. అమ్మవార్ల పూనకాల మధ్య కోయ పూజారులు సమ్మక్క తల్లిని గద్దె పై ప్రతిష్టించారు. ఇప్పటికే సారాలమ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజులు గద్దెకు చేరి భక్తులకు దర్శనం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక నుండి వన ప్రవేశం చేసే వరకు సమ్మక్క సారలక్కల దర్శనం చేసుకుంటూ భక్తులు నిలువెత్తు బంగారం (బెల్లం) తులాభారంతో పాటు మొక్కలు చెల్లించుకుంటారు.

## ప్రజలకు అందుబాటులో సాధారణ పరిశీలకులు ఫనీంద్ర రెడ్డి

### నేటి నుండి గోదావరి విశ్రాంతి భవనంలో ఫిర్యాదుల స్వీకరణ

### ఫోన్ ద్వారా కూడా అభ్యంతరాలు తెలపవచ్చు

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

రాబోయే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా నియమితులైన సాధారణ పరిశీలకులు ఫనీంద్ర రెడ్డి నేటి శుక్రవారం నుండి ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. జెన్కో పరిధిలోని గోదావరి విశ్రాంతి భవనం వేదికగా ఆయన ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు పౌరుల నుండి ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరిస్తారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే, సదరు వ్యక్తులు నిర్ణీత సమయంలో నేరుగా కలవవచ్చని ఆయన తెలిపారు. ప్రత్యక్షంగా రాలేని వారు 9949992992 ఫోన్ నంబర్ ద్వారా తమ ఫిర్యాదులను తెలియజేయాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఫనీంద్ర రెడ్డి ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## కోటగుళ్లలో నిజామాబాద్ సిపి సాయి చైతన్య పూజలు

భూపాలపల్లి రూరల్, జనవరి 29, ప్రభాతవార్త

ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ గురువారం స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. సిపి జన్మదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సిపి జన్మదిన సందర్భంగా శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## ఏఎల్పీ మైన్ వద్ద హెచ్ఎంఎస్ నిరసన

### -వచ్చే నెల నుండి వర్క్స్ కమిటీ మీటింగ్‌కు ఆహ్వానిస్తామన్న మేనేజర్ హామీ

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి ఏఎల్పీ గనిపై గురువారం నిర్వహించిన వర్క్స్ కమిటీ సమావేశం వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత, గందరగోళ పరిస్థితి నెలకొంది. ఏఐటీయూసీ, ఐఎన్ టీయూసీసంఘాలతో పాటు తమను కూడా సమావేశానికి పిలవాలని డిమాండ్ చేస్తూ హెచ్ ఎం ఎస్ బ్రాంచ్ సెక్రటరీ గోశిక శ్రీకాంత్ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకున్నారు. తమ సంఘాన్ని సమావేశానికి ఆహ్వానించకపోవడంపై నాయకులు నిరసన వ్యక్తం చేయడంతో గని వద్ద గందరగోళం ఏర్పడింది. విషయం తెలుసుకున్న గని మేనేజర్ వెంటనే అక్కడికి చేరుకుని నాయకులతో చర్చలు జరిపారు. ఈ సమస్యను జనరల్ మేనేజర్ దృష్టికి, కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. వచ్చే నెల నుండి నిర్వహించే సమావేశాల్లో ఏఐటీయూసీ, ఐఎన్ టీయూసీలతో పాటు హెచ్ ఎం ఎస్ ప్రతినిధులు కూడా పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని మేనేజర్ భరోసా ఇవ్వడంతో నాయకులు శాంతించారు. అనంతరం గనిపై ఉన్న పలు సమస్యల గురించి మేనేజర్‌తో చర్చించి హెచ్ ఎం ఎస్ నాయకులు అక్కడి నుండి వెళ్ళిపోయారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గోశిక అశోక్, బ్రాంచ్ సెక్రటరీ గోశిక శ్రీకాంత్, ఆర్గనైజింగ్ చీఫ్ సెక్రటరీ రంగు అంజి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ హుస్సేన్, సోషల్ మీడియా ప్రతినిధి రవికుమార్, రిలే షిఫ్ట్ ఇంచార్జ్ రాజు, గౌస్ పాషా, అమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరల భారంతో సింగరేణికి కష్టమర్లు దూరం

**ఉత్పత్తి-అమ్మకాల్లో క్షీణత..**
**విద్యుత్ ప్లాంట్లే చివరి ఆధారం**
**నాణ్యతపై విమర్శలు..**
**ప్రత్యామ్నాయాల వైపు జెన్కో, ఎన్టీపీసీ చూపు**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన సింగరేణి కొలియరీస్ కంపెనీ పరిస్థితి రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతోంది. బొగ్గు ఉత్పత్తి, అమ్మకాలు క్రమంగా తగ్గుతూ సంస్థ అధోముఖ పయనంలో ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్త గనులు ప్రారంభం కాకపోవడం, పాత గనుల్లో ఆశించిన స్థాయిలో ఉత్పత్తి పురోగతి లేకపోవడం, ధర-నాణ్యత అంశాలపై పెరుగుతున్న అసంతృప్తి సింగరేణి భవిష్యత్తుపై ప్రశ్నార్థకంగా మారింది.ఇప్పటికే అధిక బొగ్గు విక్రయ ధరల కారణంగా దాదాపు 20 పరిశ్రమలు సింగరేణి నుంచి కొనుగోళ్లు నిలిపివేయడం సంస్థకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఒకప్పుడు పరిశ్రమలకే ప్రధాన సరఫరాదారుగా ఉన్న సింగరేణి, ఇప్పుడు కేవలం విద్యుత్ ప్లాంట్లపై ఆధారపడాల్సిన పరిస్థితికి చేరుకుంది.

### పరిశ్రమలు తప్పుకోవడంతో ఆదాయానికి గండం

సింగరేణి బొగ్గు ధరలు కోల్ ఇండియాతో పోలిస్తే కొన్ని గ్రేడ్లలో రెట్టింపు స్థాయిలో ఉండటంతో, ప్రైవేట్ పరిశ్రమలు ఒక్కొక్కటిగా సంస్థకు దూరమవుతున్నాయి. అధిక ధరలు చెల్లించినా తగిన నాణ్యత లభించడం లేదన్న అసంతృప్తి పరిశ్రమల వర్గాల్లో నెలకొంది. దీంతో సింగరేణి మార్కెట్ క్రమంగా కుదించుకుపోతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఒకప్పుడు రాష్ట్రంలోని సిమెంట్, స్టీల్, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు కీలకంగా ఉన్న సింగరేణి, ప్రస్తుతం ఆ మార్కెట్‌ను కోల్పోయి విద్యుత్ ప్లాంట్లకే పరిమితమైంది. అయితే అక్కడ కూడా పరిస్థితి భరోసానివ్వని విధంగా ఉంది.

### విద్యుత్ ప్లాంట్లకూ అధిక ధరల భారం

ప్రస్తుతం సింగరేణికి ప్రధాన ఆదాయ వనరుగా విద్యుత్ ప్లాంట్లకు చేసే బొగ్గు సరఫరాలే ఉన్నాయి. అయితే ఈ ప్లాంట్ల యాజమాన్యాలు కూడా అధిక ధరల కారణంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖలో, సింగరేణి బొగ్గు ధరల వల్ల తమపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని స్పష్టం చేసింది.అదే విషయాన్ని రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి కి సమర్పించిన నివేదికలోనూ జెన్కో వివరించింది. సింగరేణి బొగ్గు ధరలు అధికంగా ఉండటమే తమ ప్లాంట్లలో విద్యుదుత్పత్తి వ్యయం పెరగడానికి ప్రధాన కారణమని పేర్కొంది. దీని ప్రభావం చివరకు వినియోగదారులపై పడే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### లక్ష్యాలకు దూరంగా ఉత్పత్తి

సింగరేణి గణాంకాలు పరిశీలిస్తే పరిస్థితి మరింత స్పష్టమవుతుంది.2021 22 ఆర్థిక సంవత్సరంలో సంస్థ 65.53 మిలియన్ టన్నుల బొగ్గును రవాణా చేయగా, 202425 నాటికి అది 65.23 మిలియన్ టన్నులకు తగ్గింది. పెద్దగా తేడా లేదనిపించినా, ఈ కాలంలో ఉత్పత్తి పెరగాల్సిన స్థాయిలో తగ్గుదల కనిపించడమే ఆందోళన కలిగిస్తోంది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202526)లో ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు 9 నెలల్లో 51.47 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్న సింగరేణి, వాస్తవంగా 43.73 మిలియన్ టన్నులే ఉత్పత్తి చేయగలిగింది. అమ్మకాలు కూడా 44.17 మిలియన్ టన్నులకే పరిమితమయ్యాయి.గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఉత్పత్తి 6.69 శాతం, అమ్మకాలు 4.35 శాతం తగ్గినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఇది సంస్థ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతోందన్న విమర్శలకు బలం చేకూరుస్తోంది.

### నాణ్యతపై జెన్కో ఫిర్యాదు

ధరలతో పాటు నాణ్యత అంశంపైనా సింగరేణిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధిక ధరలు చెల్లిస్తున్నా నాణ్యమైన బొగ్గు సరఫరా కావడం లేదని జెన్కో సింగరేణికి లేఖ రాసినట్లు సమాచారం. నాసిరకం బొగ్గు కారణంగా ప్లాంట్లలో విద్యుదుత్పత్తి సామర్థం తగ్గడమే కాకుండా, కాలుష్యం అధికంగా వెలువడుతోందని జెన్కో ఇంజినీర్లు తెలిపినట్లు సమాచారం.బొగ్గులో మట్టి, రాళ్ల శాతం అధికంగా ఉండటంతో బాయిలర్ల పనితీరు దెబ్బతింటోందని, నిర్వహణ ఖర్చులు పెరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది దీర్ఘకాలంలో ప్లాంట్ల సామర్థ్యాన్ని ప్రభావితం చేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

### ఎన్టీపీసీ చూపు ప్రత్యామ్నాయాల వైపు

సింగరేణి బొగ్గు ధరలపై జాతీయ స్థాయిలోనూ అసంతృప్తి వ్యక్తమవుతున్నట్లు సమాచారం. జాతీయ విద్యుదుత్పత్తి సంస్థ కూడా సింగరేణి ధరలు అధికంగా ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. కోల్ ఇండియా లేదా మహానది కోల్ఫీల్డ్స్ నుంచి బొగ్గు సరఫరా చేసుకునే అవకాశాలను పరిశీలించాలని కేంద్ర బొగ్గు శాఖను ఎన్టీపీసీ కోరినట్లు తెలుస్తోంది.ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయ బొగ్గు ఉత్పత్తి సంస్థల సమావేశంలో సింగరేణి పనితీరు, నాణ్యతలేమి, అధిక ధరలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైనట్లు సమాచారం. ఇది సింగరేణికి మరింత ప్రతికూల సంకేతంగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### కొత్త గనుల లేమి.. భవిష్యత్తుపై అనిశ్చితి

సింగరేణి ఎదుర్కొంటున్న మరో ప్రధాన సమస్య కొత్త గనుల ప్రారంభంలో జాప్యం. పాత గనుల్లో బొగ్గు నిల్వలు క్రమంగా తగ్గుతున్నా, వాటికి ప్రత్యామ్నాయంగా కొత్త గనులు ఆశించిన స్థాయిలో ప్రారంభం కావడం లేదు. దీంతో ఉత్పత్తి పెంచుకోవాలన్న లక్ష్యం కేవలం కాగితాలకే పరిమితమవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.గనుల ఆధునీకరణ, యంత్రాల నవీకరణ, కార్మికుల నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై దృష్టి పెట్టకపోతే పరిస్థితి మరింత దిగజారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ముందున్న సవాళ్లుకస్టమర్లు దూరమవుతుండటం, ఉత్పత్తి లక్ష్యాలు చేజారడం, ధర-నాణ్యతపై విమర్శలు పెరుగుతున్న నేపథ్యంలో సింగరేణి ముందు పెద్ద సవాళ్లు నిలిచాయి. ధరలను సమీక్షించి పోటీకి తగిన స్థాయిలో తీసుకురావడం, నాణ్యతను మెరుగుపరచడం, కొత్త గనులపై దృష్టి సారించకపోతే సంస్థ పరిస్థితి మరింత కఠినంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.రాష్ట్రానికి గర్వకారణమైన సింగరేణి మళ్లీ పుంజుకోవాలంటే తక్షణ సంస్కరణలు తప్పనిసరి అని, లేకపోతే విద్యుత్ ప్లాంట్లే చివరి ఆధారంగా మిగిలే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## రెండో రోజు భారీగా నామినేషన్ల దాఖలు

**-82 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాల దాఖలు**
**-అత్యధికంగా కాంగ్రెస్, బిజెపి నామినేషన్లు**

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**

మెట్ పల్లి ము న్సిపల్ ఎన్నికల బరిలో రెండవ రోజు వివిధ వార్డులో పోటీ చేసే 82 మంది అభ్యర్థులు అత్యధికంగా 92 నామి నేషన్ పత్రాలను గురువారం దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థులు 37 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాల ను దా ఖలు చేశారు. రెండవ స్థా నంలో బీజేపీ అ భ్యర్థులు 23 నామి నేషన్ పత్రా లను దాఖలు చేశారు. మూడవ స్థానంలో బిఆర్ఎస్ 18 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ నుండి ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఎంఐఎం పార్టీ







తరుపున నల్గురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు ఆరుగురు తామ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.ఇతర గుర్తింపు పొందిన పార్టీ నుంచి ఒక్కరు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

## మెట్‌పల్లి వార్త



## పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ

**-జిల్లా అదనపు కలెక్టర్ రాజగౌడ్**

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:





మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజగౌడ్ తెలిపారు. గురువారం మెట్ పల్లిలో నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని రకాల ఫామ్స్ అందుబాటులో ఉండేల చూసుకోవాలని ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి,**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డితో కలిసి నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి ర్యాండమైజేషన్ ప్రక్రియను పక్కడబందీగా నిర్వహించేందుకు ముందస్తు షెడ్యూల్ తయారు చేయాలని డీఈఓకు సూచించారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రిసెప్షన్ ప్రక్రియలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు.

మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) అమల్లోకి వచ్చిన నాటి నుంచి 24, 48, 72 గంటల నివేదికలను తప్పనిసరిగా అందజేయాలని ఎంసిసి నోడల్ అధికారికి సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు స్వీకరించేందుకు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 9030632608 ప్రత్యేక ఫిర్యాదుల కేంద్రానికి కాల్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి మాట్లాడుతూ...గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన తరహాలోనే మున్సిపల్ ఎన్నికలను కూడా నిర్వహించాలని సూచించారు. ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో నోడల్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్, భద్రత, తరలింపులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## గ్రామైఖ్య సంఘ భవనానికి స్థల వితరణ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని వల్లంపట్ల గ్రామంలో గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి కట్ట సంపూర్ణ,కట్ట సౌమ్య శ్రీకాంత్ రెడ్డి,రుత్విక్ రెడ్డి రెండు గుంటల భూమిని దానంగా ఇచ్చారు.స్వర్గీయ కట్ట సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం భూమిని దానంగా ఇవ్వడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్ గురువారం మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యుల సమావేశాలకు వేదిక లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణములో స్థలం ఇవ్వడం శుభ సూచకం అన్నారు.గ్రామ ప్రజల తరపున కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్పంచ్



పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లోపంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఉపసర్పంచ్ వంశీ, నరేందర్,సులోచన,రుచిత,కళ,వెన్నెల, అశోక్,శేఖర్,మధు, నాగరాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## రెండవ జాబితాను ప్రకటించిన బిఆర్ఎస్

**పదిమంది అభ్యర్థుల పేర్లను ప్రకటించిన ఇంచార్జ్ తుల ఉమా**

**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల రెండవ జాబితాను బిఆర్ఎస్ గురువారం రాత్రి విడుదల చేసింది. రెండవ జాబితాలో పది మందితో కూడిన జాబితాను ప్రకటించారు. 1 వ వార్డు బూర బాలు, 2వ వార్డ్ వేముల రాములు, 4వ వార్డు అటగట్ల మాధవి, 6వ వార్డ్ దూడం రజని శ్రీనివాస్, 14 వ వార్డ్ అడ్డ గట్ల మాధవి మురళి, 19 వ వార్డ్ అన్నారం శ్రీనివాస్, 22 వ వార్డ్ కత్తెర వరుణ్, 33 వ వార్డ్ దార అశోక్, 34 వ వార్డ్ దార్ల సందీప్, 38 వ వార్డ్ రిక్కు మల్ల రజిత సంపత్లను





అభ్యర్థులుగా ఎన్నికల ఇంచార్జ్ తుల ఉమా ప్రకటించారు. ఈ సమావేశంలో.. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, పార్టీ సీనియర్ నాయకులు కొండూరి రవీందర్రావు, నర్సింగారావు, బొల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో కాంగ్రెస్ కు షాక్

**...కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు**

**..సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: మున్సిపల్ ఎన్నికల వేల సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆరవ వార్డు నాయకులు దూడం రజని శ్రీనివాస్ సిరిసిల్ల తెలంగాణ భవన్ లో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గురువారం పార్టీలో చేరారు...గులాబీ కండువా కప్పి దూడం రజని శ్రీనివాస్ తో పాటు అనుచరులను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు కేటీఆర్ ..1వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నేత బూర బాలు పెద్ద సంఖ్యలో తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ లో చేరారు. కేటీఆర్ వారికి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి తుల ఉమ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,కెడిసిసిబి మాజీ చైర్మన్ కొండూరు రవీందర్



రావు,జిందం చక్రపాణి,రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగ రావు,జెడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## పాతగుట్టలో ఘనంగా ధ్వజారోహణం

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త**



:యాదగిరిగుట్టశ్రీలక్ష్మీ ృనరసింహస్వామి దేవస్థానం ఆధీనంలోని పాతగుట్ట శ్రీ లక్ష్మీ ృనరసింహ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల ఆరంభ సూచికగా ఆలయ ధ్వజస్తంభంపై ధ్వజారోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ముందు స్వామివారికి ప్రత్యేక సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, అర్చన, అలంకార సేవలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, కలశస్థాపన, నవరత్న సమర్పణ తదితర పూజా కార్యక్రమాలను ఆగమశాస్త్ర పద్ధతిలో వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. హోమాలు, లఘు పూర్ణాహుతి కార్యక్రమాలు భక్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా సాగాయి.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ధ్వజారోహణ కార్యక్రమాన్ని చేపట్టారు. ధ్వజస్తంభంపై గరుడ ధ్వజాన్ని ఎగురవేయడంతో బ్రహ్మోత్సవాలు అధికారికంగా ప్రారంభమైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ స్వామివారికి వివిధ వాహన సేవలు, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ధ్వజారోహణం అనంతరం ఉత్సవ మూర్తులతో పల్లకీ సేవలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. లోక కల్యాణార్థం నిర్వహించే స్వామి-అమ్మవార్ల వివాహ మహోత్సవానికి ముక్కోటి దేవతలను ఆహ్వానించే క్రియనే ఈ ధ్వజారోహణమని ఆలయ అర్చకులు వివరించారు.

## ఘట్టంఆశావాహుల్లో టెన్షన్ ....టెన్షన్

**బి ఫాం ప్రకటనపై తొలగని ఆందోళగెలుపు గుర్రాల కోసం అన్వేషణ**

**ఆర్థిక వనరులున్న అభ్యర్థులకే నేతల గ్రీన్ సిగ్నల్యాదాద్రిలో వేడెక్కిన రాజకీయ వాతావరణం**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి సాయంత్రంతో ముగియనుండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. చివరి క్షణం వరకు అభ్యర్థిత్వంపై స్పష్టత రాకపోవడంతో ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.ప్రత్యేకంగా పార్టీలు విడుదల చేయాల్సిన బీ-ఫాం ప్రకటనపై ఆందోళన కొనసాగుతోంది. అధికారిక అభ్యర్థి ఎవరో తేలకపోవడంతో ఆశావాహులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. పార్టీ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ, కీలక నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు.ఇదిలా ఉండగా, పార్టీల్లో గెలుపు గుర్రాల కోసం అన్వేషణ ముమ్మరంగా సాగుతోంది. స్థానిక రాజకీయ సమీకరణలు, కుల సమీకరణలు, గత ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుంటూ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పార్టీలు నిమగ్నమయ్యాయి.అయితే, రాజకీయ వర్గాల్లో మరో చర్చ జోరుగా సాగుతోంది. ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న అభ్యర్థులకే నేతల గ్రీన్ సిగ్నల్ లభిస్తున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికల ఖర్చులు భరించగలిగే వారికే ప్రాధాన్యం దక్కుతోందన్న భావనతో కొందరు ఆశావాహులు నిరాశలో ఉన్నట్లు తెలుస్తోంది.మొత్తానికి నామినేషన్ల ముగింపు సమయం సమీపిస్తుండటంతో యాదాద్రి జిల్లాలో రాజకీయ ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. నేటి సాయంత్రం వెలువడే బీ-ఫాం జాబితాతో అసలు రాజకీయ చిత్రం స్పష్టమవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**ఆశావాహుల్లో టెన్షన్.. టెన్షన్..**

నామినేషన్ వేయాలా? వద్దా? అన్న డైలమాలో కొందరు అభ్యర్థులు చిక్కుకున్నారు. పార్టీ నుంచి బీ-ఫాం వస్తుందన్న నమ్మకంతో కొందరు నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకున్నా, చివరి క్షణంలో పార్టీ మార్పులు చోటు చేసుకుంటాయన్న అనుమానంతో వెనకడుగు వేస్తున్నారు. మరికొందరు స్వతంత్రంగా పోటీకి దిగాలా? లేక పార్టీ నిర్ణయాన్ని వేచి చూడాలా? అన్న ప్రశ్నల మధ్య నలుగుతున్నారు.

లక్ష ్యంతో పార్టీలు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఆరు మున్సిపాలిటీలో ఉండగా వాటి పరిధిలో 104 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి . నామినేషన్ల స్వీకరణలో భాగంగా గురువారం ఆలేరు ఏఅభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.

# సిరిసిల్ల వార్త



## ఘనంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం బర్త్డే వేడుకలు.

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని లలిశెట్టి శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ లో యువజన కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ అధ్యక్షులు చుక్క రాజశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు సంతోషిమాత ఆలయంలో పూజలు నిర్వహించి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆసరి బాలరాజు యాదవ్, గంగాధర మహిపాల్,ఇందిరమ్మ కాలనీ మాజీ సర్పంచ్ బైరి రమేష్,మహేష్,యూత్ నాయకులు లింగారి అజయ్,అనూష్,చరణ్,షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు 134 నామినేషన్లు



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల రెండో రోజు 134నామినేషన్లను అధికారుల స్వీకరించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు 41, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 36 , బిజెపి పార్టీ అభ్యర్థులు 32, జె జనసేన పార్టీ 3 సిపిఎం 3, సిపిఐ 1, ఏఐఎఫ్ బి 1 నామినేషన్లను దాఖలు చేశారు. రెండో రోజు నాటికి మొత్తం నామినేషన్లు 154అధికారులు స్వీకరించారు

## వేసవికాలంలో నీటి ఎద్దడిని నివారించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

**బొమ్మలరామారం జనవరి 29 ప్రభాతవార్త:**

వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్ పి సీఈవో శోభారాణి అన్నారు. గురువారం మండల అభివృద్ధి కార్యాలయాన్ని సందర్శించి పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడుతూ వేసవికాలంలో ప్రతి గ్రామంలో నీటి ఎద్దడి ఉంటుందని ముందస్తు ప్రణాళిక తీసుకొని బోర్లు పనిచేయకపోతే రైతులు దగ్గర నుంచి బోర్లు పనిచేసే వాటిపై దృష్టి పెట్టి వారి దగ్గర నుంచి నీళ్లు ప్రజలకు అందేలా చూడాలని ఆమె సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ను సందర్శించి విద్యార్థుల ముఖాముఖి అయి పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు....ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్ ఎంఈఓ రోజా రాణి మరియు పంచాయతీ కార్యదర్శులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

## మోత్కూర్ మున్సిపాలిటీ రెండో రోజు 34 దరఖాస్తుల స్వీకరణ

**మోత్కూర్ జనవరి 30 ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు గాను 34 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్నికల అధికారి సతీష్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన పత్రిక ప్రకట విడుదల చేస్తూ ఒకటో వార్డులో 4 దరఖాస్తులు, రెండో వార్డులో3, మూడో వార్డులో 2, నాలుగో వార్డులో 3, ఐదో వార్డులో 3, ఆరో వార్డులో స్వతంత్ర అభ్యర్థి 1, ఏడో వార్డులో 4, 8వ వార్డులో3, తొమ్మిదో వార్డులు 5, పదో వార్డులో 1, 11వ వార్డులు 5, 12వ వార్డులో 1 నామినేషన్లు వచ్చినట్లు ఆయన తెలిపారు. నామినేషన్ల స్వీకరణ రెండో రోజు వరకు కాంగ్రెస్ పార్టీ 10, బి ఆర్ఎస్ పార్టీ 8, బిజెపి పార్టీ 7, సిపిఎం పార్టీ 1, ఇండిపెండెంట్ అభ్యర్థులు 8 మంది దరఖాస్తులు చేసినట్లు ఎన్నికల అధికారి సతీష్ కుమార్ తెలిపారు.

# నామినేషన్ ప్రక్రియ పగడ్బంధీగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో జగిత్యాల మున్సిపల్ పరిధిలో ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నోటిఫికేషన్ ప్రక్రియ లో భాగంగా నోటీస్ బోర్డుపై ప్రదర్శించిన విధానాన్ని పరిశీలించారు. నామినేషన్ స్వీకరణ సమయంలో ఆర్వో, ఏ ఆర్వో ల విధులను క్షుణ్ణంగా వివరించారు. అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను



నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా పై అధికారులను సంప్రదించాలని సూచించారు. అధికారులు అందరిని సమన్వయం చేసుకుంటూ తమ విధులు జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో మధుసూదన్, డిపివో మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్ స్పందన, తహసీల్దార్ రాం మోహన్ రావు సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అక్రిడిటేషన్ ఉంటేనే వాహనాలపై స్టిక్కర్

### నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు

### డీపీఆర్వో పల్లికొండ నరేష్



**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:**సమాచార పౌరసంబంధాల శాఖ నుంచి అధికారికంగా అక్రిడిటేషన్ కార్డులు పొందిన జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలపై ప్రెస్ అని రాసుకోవాలని లేదా స్టిక్కర్లు వేసుకోవాలని డీపీఆర్వో పల్లికొండ నరేష్ తెలిపారు. అక్రిడిటేషన్ లేని వ్యక్తులు వాహనాల పై ప్రెస్ అని రాసుకోవడం మోటారు వాహన చట్టానికి విరుద్ధమన్నారు. ఈ మేరకు రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ ప్రి యాంక ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలపై అనధికారికంగా ప్రెస్ స్టిక్కర్లు వేసుకున్నవారిని గుర్తించేందుకు తనిఖీలు చేస్తామని తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు..

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో అతిపెద్ద పుణ్యక్షేత్రం శ్రీ బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామిబ్రహ్మోత్స వాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం రోజున ప్రారంభమైన బ్రహ్మోత్సవాల ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు గురు వారం అగ్ని ప్రతిష్టపన, బలి హరణం మరియు భీష్మ ఏకాదశి సందర్భంగా విష్ణు సహస్ర నామాల పారాయణం నిర్వహించినట్లు ఆలయ ఈ.ఓ శ్రీనివాస్ , రెనవేషన్ కమిటీ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్ లు తెలిపినారు. బ్రహ్మోత్స వాలు అత్యంత వైభవంగా నిర్వహించడానికి సభ్యులు అధికారులు అహర్నిశలు కష్టపడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ నూతనంగా ఏర్పడిన రెన్యువేషన్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ మరియు సభ్యులు రేయి పగలు స్వామివారి సేవా కార్యక్రమంలో గడుపుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్ రేనవేషన్ కమిటీ సభ్యులు, యశోద రమేష్, గుమ్మడి రమేష్, శ్రీమతి పూదూరి గంగ మని, చల్లా లక్ష్మణ్, ద్యావనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్యం, చల్ల లక్ష్మణ్ యాదవ్, ఎనగంటి సతీష్, సెట్పల్లి సత్యనారాయణ, చెన్న గంగాధర్, అర్చకులు వొద్దిపర్తి సంతోష్ కుమారచార్యులు, చిన్న సంతోషాచార్యులు, మధు కుమార్ అర్చకులు మరియు డింగిరి హేమంత్ యజ్ఞాచార్యులు, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ యు.రఘు మరియు సిబ్బంది, పాల్గొన్నారు

## జిల్లాస్థాయి సీఎం కప్‌కు సెలెక్ట్ అయిన శ్రీ చైతన్య విద్యార్థులు..

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలో ని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికయ్యారు. కో కో అండర్ 18 విభాగంలో అభియుక్త్, అనిరుధ్, రచిత్, వర్షిత్, కబడ్డీలో అండర్ 18 జిల్లా కెప్టెన్ గా రిత్విక్ , వాలీబాల్ విభాగంలో అండర్ 14 కు శ్రీ వర్ధన్ ఎంపికయ్యారు. విద్యార్థులు క్రీడలలో ప్రతిభ చాటడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ టి. సచిన్ ,వైస్ ప్రిన్సిపాల్ సారిక, పిఈటి ప్రవళిక మరియు పాఠశాల ఉపాధ్యా యులు హర్షం వ్యక్తం చేశారు..

## జనరల్ అబ్జర్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులుగా ఖర్గాడే కాళీచరణ్ సుదామరావు ఐఏఎస్ జగిత్యాల జిల్లాకు నియమించబడగా జగిత్యాలలోని అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో రెండవ సాధా రణ మున్సిపల్ ఎన్నికలు జరిగే 5 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్య, ఎన్నికలకు సంబంధించిన అన్నిరకాల ఏర్పాట్లు మరియు తదితర అంశాలపై చర్చించారు. ఇందులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో మధు సూదన్, డిపిఆర్వో పి. నరేష్, జిల్లా నోడల్ ఆఫీసర్ జి. శ్రీనివాస్ గౌడ్, తహసీల్దార్ రాం మోహన్ మరియు తదితరులు ఉన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లాకు నియమితులైన ఎన్నికల వ్యయ పరిశీలకులు డి. శ్రీనివాస్ గురువారం జగిత్యాల మున్సిపాలిటీలలో జరుగుతున్న నామినేషన్ ల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు డి. శ్రీనివాస్ మాట్లాడుతూఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు అందరు ఎన్నికల నియమావళి మేరకు విధులు నిర్వర్తించాలని అన్ని పత్రాలు నింపడం, సరైనా ధ్రువీకరణ పత్రాలు వంటివి రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలంచాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. పోటీ చేసే అభ్యర్థులు నిర్దేశించిన వ్యయ పరిమితి మేరకు ఖర్చులు చేయాలని అందుకు ప్రత్యేక బ్యాంక్ ఖాతా తీసుకోవాలని ఖర్చులు చేసిన మేరకు బిల్లులు సమర్పించాలని అలాగే పార్టీ పరంగా చేసే వ్యయం, పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థి వ్యయం లను అన్నింటిని నమోదు చేయాలని సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులకు సూచించారు. ఈ కార్యక్రమం లో నోడల్ అధికారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్ లు, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### -టీఎస్ యుటిఎఫ్ పిలుపు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5 న దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే మార్చ్ టూ పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భుమేశ్వర్ పిలుపునిచ్చారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, పాఠశాలల మూసివేత, విలీనం నిలిపివేసి, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని, కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని తదితర డిమాండ్లతో జాతీయ ఉపాధ్యాయ ఫెడరేషన్ల పిలుపు మేరకు ఫిబ్రవరి 5న నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు అందరూ ఆరోజు ఉదయం 10 గంటలకు జంతర్ మంతర్ వద్దకు చేరుకోవాలని కోరారు. జంతర్ మంతర్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు, వివిధ జాతీయ సంఘాల నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## రెండవ రోజు ప్రశాంతంగా జరిగిన నామినేషన్ ప్రక్రియ

### -జిల్లాలో 483 నామినేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కౌన్సిలర్ గా నామినేషన్ వేయడానికి రెండో రోజు గురువారం భారీగా తరలివచ్చి నామినేషన్లు వేశారు. కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు కొందరు ఆయా వార్డుల నుండి జన సమీకరణతో డప్పు చప్పుళ్ళ మధ్య ర్యాలీలు నిర్వహిస్తూ నామినేషన్ కేంద్రానికి తరలివచ్చారుజగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలకు జరుగనున్న ఎన్నికలకు సంబంధించి రెండవ రోజు జనవరి 29వ తేది నాటి వరకు 483 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. మున్సిపాలిటీల వారిగాధర్మపురి ,50 జగిత్యాల, 190కోరుట్ల 91మెట్ పెల్లి , 109రాయికల్ , 43అభ్యర్థులు నామినేషన్లు వేయగా మొత్తం నామినేషన్లు 483 దాఖలు అయినాయి.

## వైభవంగా విష్ణు సహస్ర పారాయణం

ధర్మపురి, ప్రభాతవార్త:

భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణలోని శేషప్ప కళావేదికపై గురువారం విష్ణు సహస్ర పారాయణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో శారద మహిళా మండలి సభ్యులు, స్థానిక వైశ్య మహిళా మండలి సభ్యులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం సామూహిక విష్ణు సహస్ర పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామానికి చెందిన కొలిపాక రామయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందగా గురువారం బాధిత



కుటుంబాన్ని సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి గురువారం పరామర్శించారు అనంతరం అయన చిత్రపటానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించి బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద కిషోర్,కొలిపాక రాములు, బీనపల్లి బాలయ్య, నార్ల అశోక్, సుదగోని శ్రావణ్ కుమార్,కొలిపాక కిరణ్, కొలిపాక మధు, కొలిపాక రాములు, కొలిపాక శ్రీనివాస్, కొలిపాక బాలయ్య,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## దత్తత ఉత్తర్వులు అందజేసిన కలెక్టర్

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

కరీంనగర్ బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న ఏడు సంవత్సరాల బాలికను హైదరాబాద్ కు చెందిన పిల్లల్ని దంపతులు దత్తత తీసుకున్నారు. కరీంనగర్ అర్బన్ పరిధిలోని గోపాల్ పూర్ కు చెందిన పిల్లలు లేని



దంపతులు వారి సమీప బంధువుల నుండి 13 సంవత్సరాల బాబును దత్తత తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా ఈ దత్తత కార్యక్రమం కలెక్టరేట్లో గురువారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలన్నారు. రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు, బాల సదనాల నుండి దత్తత కోరుకునేవారు జిల్లా పరిషత్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దుర్థాన పర్వీన్, సిడబ్ల్యుసి మెంబర్లు కళింగ శేఖర్, విజయ్ కుమార్, ఎల్.పి.ఓ రాజు, మిషన్ వాత్సల్య సిబ్బంది తిరుపతి, సాధినేని రమేష్, కవిత, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## మత్స్యగిరీంద్ర స్వామి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి కళ్యాణ మహోత్సవానికి గురువారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశంతో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు



నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి మంగళ శాసనాలు,ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో ఆరోగ్యకరమైన జీవనం గడపాలని, సంపదలతో, ప్రజలే కాకుండా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ స్వామి వారిని వేసుకున్నట్టు తెలిపారు. ఈ మహోత్సవానికి ఆలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దడమే కాకుండా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించిన పాలకవర్గాన్ని ఆయన అభినందించారు. ఈ మహోత్సవంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కోరం రాజిరెడ్డి, పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, టెంపుల్ మాజీ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయం నుండి గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న వేసవిలో గ్రామాలలో తాగునీటి సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల్లో భాగంగా ఫిబ్రవరి 1నుండి 20 వరకు ప్రతి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. తాగునీటి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించార. గ్రామాలలో ఏదైనా తాగునీటి సమస్య ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1916 ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీనివాస్, వివిధ మండలాల నుండి ఆర్. డ బ్ల్యూ. ఎస్ అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఎఈఈలు పాల్గొన్నారు.



## ఆలుగునూర్ కాంగ్రెస్ అభ్యర్థి గా "గోపు మల్లారెడ్డి నామినేషన్...

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గోపు మల్లారెడ్డి గురువారం అట్టహాసంగా నామినేషన్ వేశారు. డివిజన్ ప్రజలు పార్టీ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించిన భారీ ర్యాలీ అలుగునూరు నుంచి ఎన్టీఆర్ విగ్రహం, కోతి రాంపూర్, కమాన్ చౌరస్తా మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయం వరకు సాగింది. ర్యాలీ ప్రారంభ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కార్పోరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం అన్నారు. 8వ డివిజన్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవడం ద్వారా ప్రజలు మార్పుకు నాంది పలుకాలని కోరారు. ఎమ్మెల్యేగా తాను ఈ గ్రామానికి ఎంతో చేశానని, ఇంకా చేయాల్సినవి కూడా ఉన్నాయని, ఆ పనులు పూర్తిచేసే పూచీ నాదేనన్నారు. కష్టకాలంలో వెన్నంటి ఉన్న అలుగునూరు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండే బాధ్యత తనదేనన్నారు. ఇక నుంచి ఆ బాధ్యతను మల్లన్నకు అప్పగించాలని ఆయన ప్రజలను కోరారు. ఎమ్మెల్యే సతీమణి, అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కవ్వంపల్లి అనురాధ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని గెలిపించుకోవడం ద్వారా అలుగునూర్ ప్రజలు తమ ఐక్యతను చాటుకోవాలని కోరారు. మల్లారెడ్డి గురించి అలుగునూరు ప్రజలకు కొత్తగా తాను చెప్పాల్సింది ఏమీ లేదని, పట్టుదలతో పనులు సాధించుకోగలిగే సత్తా మల్లారెడ్డికి ఉందని పేర్కొన్నారు. మల్లారెడ్డిని గెలిపించుకుంటే గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని డాక్టర్ అనూరాధ పేర్కొన్నారు. ఈ ర్యాలీలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఎనిమిదవ డివిజన్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేని రమేష్ యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీ మనారాయణ గౌడ్, పార్టీ నాయకులు కంది లక్ష్మీ మనారాయణ గౌడ్, కంది అశోక్ రెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, చిందం కిష్టయ్య తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## విబిజిరామ్ జీని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్..

### మీనాక్షి నటరాజన్ చేసిన వ్యాఖ్యలకు బిజెపి ఖండన

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..

మానకొండూర్, ప్రభాతవార్త:

గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేయడమే బిజెపి లక్ష ్యమని, వి బి జి రామ్ జి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకించడం పట్ల బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం మానకొండూరు మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కందిరాజు రెడ్డి ఆధ్వర్యంలో ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ వికసిత



భారత్ గ్యారెంటీ వి బి జి బి రామ్ జీ 2025 చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకించడం దారుణమని ఆరోపించారు. గ్రామ స్వరాజ్యం బలోపేతమే లక్ష ్యంగా తీసుకువచ్చిన ఉపాధి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రాద్ధాంతం చేస్తుందని ధ్వజమెత్తారు. రామ్ అనే పేరు ఉన్నందుకే కాంగ్రెస్ పార్టీకి మింగుడు పట్టడం లేదన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రధాని మోడీపై చేసిన వ్యాఖ్యలకు జిల్లా పక్షాన తీవ్రంగా ఖండించారు. వి బి జి రామ్ చట్టంపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేయడం ప్రజలను తప్పుదారి పట్టించడమే లక్ష ్యంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. 12 ఏళ్ల మోడీ ప్రభుత్వంలో దేశ ప్రజల సంక్షేమం కోసం చరిత్ర ఆత్మకు నిర్ణయాలను తీసుకోవడం వలనే వరుసగా మూడుసార్లు బిజెపి పార్టీకి ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజలు పూర్తి విశ్వాసాన్ని కోల్పోయారని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, వి బి జి రామ్ జిల్లా కన్వీనర్ కరివేద మైపాల్ రెడ్డి, అప్పని తిరుపతి, రాపాక ప్రవీణ్, లక్ష ్మణాచారి, పోచంపల్లి శ్రీనివాస్, ప్రదీప్ యాదవ్, బొగ్గుల రమేష్, మార్కొండ రమేష్, ప్రభాకర్ గౌడ్, రమణయ్య, రాజేష్, రమేష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నేతల చిత్రపటాలకు అవమానం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

గత రెండేళ్లుగా గ్రామపంచాయతీ స్టోర్ రూమ్ లో నే మహనీయుల చిత్ర పటాలు మూలుగుతున్నాయి. చిగురుమామిడి మండలం గునుకులపల్లె నూతన గ్రామపంచాయతీ ప్రారంభం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా లక్ష్మీ ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 30 మహనీయుల చిత్ర పటాలను లక్ష్మి ్మ చారి టబుల్ ట్రస్ట్ చైర్మెన్ గాదె రఘునాథ్ రెడ్డి గ్రామపంచాయతీకి అందజేశారు. అయితే రెండేళ్లుగా ఆ చిత్రపటాలను గ్రామ పంచాయతీ గోడలపై అమర్చకుండా నాటి నుంచి నేటి వరకు స్టోర్ రూమ్ లో అలానే ఉంచడం గమనార్హం. మహనీయుల చిత్రపటాలను మంత్రిచే అందించిన లక్ష్మీ ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ గాదె రఘు నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గతము లో కుర్చీలు, టేబుల్తో కూడిన ఫర్నీచర్ను సైతం పంపిణీ చేయగా వాటిని మాత్రం ఉపయోగిస్తున్నారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన జాతీయ నాయకుల చిత్రపటాలను విస్మరించడంపై గ్రామ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా మహనీయులను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# వీణవంక లో పోలీస్ బందోబస్తు నడుమ సమ్మక్క గద్దెకు...

### - సమ్మక్క కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కుటుంబం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో సమ్మక్క జాతర కమిటీ చైర్మన్ లు పాడి రామకృష్ణ రెడ్డి, పాడి ఉదయ్ నందన్ రెడ్డి ల నిర్వహణలో సమ్మక్కను భారీ పోలీస్ బందోబస్తు నడుమ తీసుకెళ్లారు. కాగా మండలములో చల్లూరు, కోర్కల్, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆయా జాతర కమిటీ చైర్మన్ లు బొంగోని రాజయ్య, కర్ర హరిన్ రెడ్డి, పరిపాటి రవీందర్ రెడ్డి ల ఆధ్వర్యములో కోయా పూజారుల పూనకాల మధ్యలో భారీ ఊరేగింపు గా డప్పు చప్పుళ్ళు, నృత్యాల మధ్య సమ్మక్క గురువారం రాత్రి గద్దెకు చేరుకుంది.

**- సమ్మక్క కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు**

హుజురాబాద్ లో ఎమ్మెల్యే కుటుంబాన్ని అడ్డుకోవడాన్ని నిరసిస్తూ వీణవంక లో ఎమ్మెల్యే ఇంటి ముందు బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్థులు సుమారు మూడు వందల మంది మద్దతుదారులు చేరుకొన్నారు. సిపి గౌస్ ఆలం పర్యవేక్షణలో హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యములో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయగా, సమ్మక్క వనం నుండి గద్దెకు ఊరేగింపుకు జాతర కమిటి తీసుకెళ్తుండగా





పోలీసులు తన ఇంటి ముందు ఆపగా సమ్మక్కకు సాంప్రదాయ పద్ధతుల్లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు.

## రెండవ రోజు ప్రశాంతంగా జరిగిన నామినేషన్ ప్రక్రియ

**జిల్లాలో 483 నామినేషన్లు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కౌన్సిలర్ గా నామినేషన్ వేయడానికి రెండో రోజు గురువారం భారీగా తరలివచ్చి నామినేషన్లు వేశారు.కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు కొందరు ఆయా వార్డుల నుండి జన సమీకరణతో డప్పు చప్పుళ్ళ మధ్య ర్యాలీలు నిర్వహిస్తూ నామినేషన్ కేంద్రానికి తరలివచ్చారుజగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలకు జరుగనున్న ఎన్నికలకు సంబంధించి రెండవ రోజు జనవరి 29వ తేది నాటి వరకు 483 నామినేషన్ లు వచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.

**మున్సిపాలిటీల వారిగా**

ధర్మపురి ,50 జగిత్యాల, 190కోరుట్ల 91మెట్ పెల్లి , 109రాయికల్ , 43అభ్యర్థులు నామినేషన్లు వేయగా మొత్తం నామినేషన్లు 483 దాఖలు అయినాయి.

## చిన్న తుండ్లలో ఘనంగా సమ్మక్క సారక్క జాతర (దుబ్బతీర్థం)

**మలహార్ రావు, జనవరి 29, ప్రభాతవార్త**



మండలంలోని చిన్న తుండ్ల గ్రామపంచాయతీ పరిధిలో సమ్మక్క సారక్క (దుబ్బతీర్థం) జాతర కన్నుల పండువగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ జాతరకు భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీ ఎస్ మాజీ చైర్మన్ ఇప్పముండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహార్ రావు, చిన్న తుండ్ల గ్రామ సర్పంచ్ గడ్డం క్రాంతి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. స్థానిక పూజారులు సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు మొక్కుబడులు చెల్లించుకున్నారు.గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, మోలిక సదుపాయాలు కల్పించారు.

## పాఠశాలల్లో స్టెమ్ విద్యా ప్రమాణాల మెరుగుదలకు సమిష్టి కృషి అవసరం

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



పాఠశాలల్లో స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరిం గ్, మ్యాథమెటిక్స్) విద్యా ప్రమా ణాల మెరుగుదలకు ఉపాధ్యా యులు, విద్యాశాఖ అధికారులు సమిష్టంగా కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో సీమెన్స్, ప్రథమ్ సంస్థల ఆధ్వర్యంలో సైన్స్, ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్లతో పాఠశాల విద్యలో స్టెమ్ నాణ్యమైన విద్య అభివృద్ధి చేయడానికి నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, భారతదేశ జాతీయ విద్యా విధానం, జాతీయ పాఠ్యక్రమ రూపకల్పనకు అనుగుణంగా రూపొందించిన ఆధునిక అభ్యాస వనరులను పాఠశాలల్లో వినియోగించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించవచ్చని తెలిపారు. సీమెన్స్ ఇండియా, సీమెన్స్ స్టిఫ్టుంగ్, ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా రూపొందించిన ఈ స్టెమ్ అభ్యాస వనరులను ఉపాధ్యాయులు తరగతుల్లో విస్తృతంగా ఉపయోగించాలని సూచించారు. పాఠశాల స్థాయిలోనే బలమైన విద్యా పునాదులు నిర్మించడం విద్యార్థులను భవిష్యత్తులో సాంకేతిక, పరిశోధనా, ఇంజినీరింగ్ రంగాల్లో రాణించేలా చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ దిశగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమం తెలంగాణ రైజింగ్ విజన్‌కు అనుగుణంగా రాష్ట్రాన్ని జ్ఞాన సమాజంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని, వికసిత భారత్ లక్ష ్య సాధనకు కూడా తోడ్పడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యసనా ప్రమాణాల పెంపొందించేందుకు అందరూ కలిసి ముందుకు సాగాలని మళ్లీ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డీఈఓ రాజేందర్, సీమెన్స్ ప్రాజెక్టు మేనేజర్ శివ కుమార్, ప్రథమ్ రాష్ట్ర కోఆర్డినేటర్ సుధాకర్, ప్రాజెక్టు లీడ్ జగదీప్, సయాలి, చిన్మయి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ సచిన్ తూటే, రుచిక తదితరులు పాల్గొన్నారు.

## మేడారం విధులతో మూగబోయిన ప్రభుత్వ కార్యాలయాలు

### పలిమెలలో స్తంభించిన పాలన..!

**పలిమెల, జనవరి 29, ప్రభాత వార్త**

రాష్ట్రవ్యాప్తంగా మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర సందడి నెలకొంటుంటే, మరోవైపు ప్రభుత్వ కార్యాలయాలు మాత్రం జనం లేక, అధికారులు రాక వెలవెలబోతున్నాయి. జాతర నిర్వహణ కోసం వివిధ శాఖల అధికారులను మేడారం విధులకు కేటాయించడంతో పలిమెల మండలంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా స్తంభించిపోయింది. గత మూడు రోజులుగా కార్యాలయాలు ఖిమూగబోవడంతోఖి సాధారణ ప్రజల అవసరాలు తీరక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మండలంలోని కీలకమైన తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం (ఎంపీడీఓ), వ్యవసాయ శాఖ వంటి కార్యాలయాల్లో ఉన్నతాధికారులు ఎవరూ అందుబాటులో లేరు. నిర్ణయాధికారం ఉన్న అధికారులు జాతర విధుల్లో నిమగ్నం కావడంతో ఫైళ్లు కదలడం లేదు. కేవలం కింది స్థాయి సిబ్బంది మాత్రమే హాజరవుతున్నప్పటికీ, సర్టిఫికెట్ల జారీ లేదా సంతకాలు చేసే వారు లేకపోవడంతో పనులన్నీ పెండింగ్‌లో పడిపోయాయి.

హుజూరాబాద్ వార్త

## హుజూరాబాద్‌లో 78... జమ్మికుంటలో 88 నామినేషన్లు దాఖలు

**హుజూరాబాద్/జమ్మికుంట, ప్రభాత వార్త:**



హుజురాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న రెండవ సాధారణ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఊపందుకుంది. రెండో రోజు నామినేషన్ల పర్వం ముగిసేసరికి భారీగా అభ్యర్థులు తమ పత్రాలను సమర్పించారు. హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ ముసబ్ అహ్మద్ తెలిపిన వివరాల ప్రకారం రెండో రోజు మొత్తం 78 నామినేషన్లు దాఖలయ్యాయి. మొదటి రోజు వచ్చిన 15 నామినేషన్లతో కలిపి ఇప్పటివరకు మొత్తం 93 నామినేషన్లు పోలయ్యాయి. మరోవైపు పొరుగునే ఉన్న జమ్మికుంట మున్సిపాలిటీలో కూడా ఎన్నికల వేడి కనిపిస్తోంది. అక్కడ ఇప్పటివరకు మొత్తం 88 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు ధృవీకరించారు.

### - అబ్జర్వర్ల తనిఖీ...

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ జి. జితేందర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు.

## వీణవంక లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్టు

**వీణవంక, ప్రభాత వార్త:**







వీణవంక కేంద్రంలో జరుగుతున్న సమ్మక్క - సారలమ్మ జాతరలో గురువారం సాయంత్రం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వీణవంక మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి సమ్మక్క - సారలమ్మ జాతర హైకోర్టు ఉత్తర్వుల మేరకు పాడి రామకృష్ణారెడ్డి, పాడి ఉదయ నందన్ రెడ్డి ధర్మకర్తలు గా కొనసాగుతున్న సందర్భంలో, వీణవంక గ్రామ సర్పంచును జాతర ఏర్పాటులో ప్రక్కన పెట్టడం పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆరోపిస్తూ, సమ్మక్క గద్దె పై ఉండడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడడంతో పోలీసులు ముందస్తు జాగ్రత్తతో కుటుంబ సమేతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ప్రశాంతంగా నామినేషన్ల పర్వం

## మున్సిపల్ ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ జిల్లాలో అత్యంత పారదర్శకంగా, సజావుగా సాగుతోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. గురువారం రామగుండంలోని ముబారక్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి వచ్చిన ఆయన, క్షేత్రస్థాయిలో నామినేషన్ల స్వీకరణ తీరును, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూ.. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్ల కోసం మొత్తం 8 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని వసతులు కల్పించామని, సిబ్బంది ఎన్నికల నిబంధనల మేరకు పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికల కీలక గడువులివే..నామినేషన్ల



తదుపరి ప్రక్రియపై కలెక్టర్ స్పష్టతనిచ్చారు: జనవరి 30 న సాయంత్రంతో గడువు ముగుస్తుంది. నవరి 31న నామినేషన్ల స్క్రూటినీ ఉంటుంది. అనంతరం అర్హుల జాబితాను ప్రకటిస్తారు. ఒకవేళ నామినేషన్ తిరస్కరణకు గురైతే, ఫిబ్రవరి 1 సాయంత్రం 5 గంటల వరకు అప్పీల్ చేసుకోవచ్చు. ఫిబ్రవరి 2న అప్పీళ్లను పరిష్కరిస్తామని, ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 3వ తేదీ సాయంత్రం నాటికి ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల పూర్తి స్థాయి అధికారిక జాబితాను ప్రకటిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# 41వ డివిజన్‌లో సిపిఐ అభ్యర్థిగా మార్కపురి సూర్య నామినేషన్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల్లో 41వ డివిజన్ నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా మార్కపురి సూర్య నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోశిక మోహన్‌లతో కలిసి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ అనంతరం సిపిఐ కార్పొరేటర్ అభ్యర్థి మార్కపురి సూర్య మాట్లాడుతూ.. రామగుండం మున్సిపల్ కౌన్సిల్ తొలిసారిగా ఏర్పడిన సమయంలో ఈ డివిజన్ ప్రజలు సిపిఐకి మద్దతు ఇచ్చి గెలిపించారని గుర్తు చేశారు. అప్పట్లో గెలుపొందిన సిపిఐ నాయకుడు తిరుపతన్న 41వ డివిజన్‌ను అనేక విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రతి కౌన్సిల్ సమావేశంలోనూ ఈ వార్డు ప్రజల సమస్యలను లేవనెత్తి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేశారని అన్నారు. ఆ కాలం నుంచే 41వ డివిజన్‌లో సిపిఐ ఒక బలమైన రాజకీయ శక్తిగా కొనసాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్పొరేషన్ ఎన్నికల్లో మళ్లీ సిపిఐ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, పార్టీ గుర్తు అయిన కంకి-కొడవలి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని



డివిజన్ ప్రజలను కోరారు. తాను 2009 నుంచి విద్యార్థి నాయకుడిగా, యువజన నాయకుడిగా అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నానని, ప్రజల కోసం పోరాటాల్లో భాగంగా ఏడు సంవత్సరాల పాటు పోలీసు కేసులను కూడా ఎదుర్కొన్నానని తెలిపారు. ప్రజల సమస్యలపై పోరాడే క్రమంలో ఎలాంటి ఒత్తిడులకు లోనుకాలేదని చెప్పారు. 41వ డివిజన్ అభివృద్ధి, అవినీతి రహిత పాలన, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రతినిధిగా పనిచేయాలనే సంకల్పంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని మార్కపురి సూర్య తెలిపారు. ఈ అవకాశాన్ని తనకు కల్పించి గెలిపించాలని డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజాబాట

జూలపల్లి,ప్రభాతవార్త:




విద్యుత్ శాఖ జూలపల్లి ఏఈ హరీష్ ఆధ్వర్యంలో పెద్దాపూర్ గ్రామంలో గురువారం ప్రజాబాట కార్యక్రమాన్ని సర్పంచుల పోరం మండల అధ్యక్షులు,సర్పంచ్ తొగరు శ్రీనివాస్ గ్రామపంచాయితీ ఆవరణంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ గ్రామంలో ఏవైనా విద్యుత్ సమస్యలు ఉన్నట్లయితే సర్పంచ్ దృష్టికి గ్రామ ప్రజలు తీసుకురావాలి వారి ద్వారా ఆ సమస్యులు మేము పరిష్కరిస్థామని తెలియజేయడం జరింగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెల్ల కనకయ్య,లైన్ మెన్ సంపత్,జేఎల్ఎం వెంకటేష్, వార్డు సభ్యులు తీగల అశోక్, పెసరు లచ్చయ్య,కల్లేపల్లి మహేందర్ గ్రామస్తులు బుర్ర మహేష్,రాజు కుమార్,పెద్దురు అంజి,కోటయ్య పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల కోసమే కేసీఆర్‌కు నోటీసులు


పెద్దపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిందని జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ స్వామి వివేక్ పటేల్ మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ పార్టీ 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తోందని విమర్శించారు. సిట్ అనేది స్వతంత్రంగా కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు నడుచుకుంటోందని ఆయన ఆరోపించారు. తెలంగాణ సాధించిన ఉద్యమ నేత కేసీఆర్ చరిత్రను చెరిపివేయాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని హెచ్చరించారు. ఇలాంటి రాజకీయ కక్షసాధింపు చర్యలకు బీఆరఎస్ పార్టీ భయపడదని, కాంగ్రెస్ అన్యాయపాలనపై ప్రజల పక్షాన ఉండి న్యాయపోరాటం చేస్తామని ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

# పెద్దపల్లిలో నామినేషన్ల సందడి

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పెద్దపల్లి మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల ప్రక్రియ జోరందుకుంది. మున్సిపల్ కార్యాలయంలో గురువారం మొత్తం 63 మంది అభ్యర్థులు 77 నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తెలిపారు. వివిధ వార్డుల నుండి అభ్యర్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ నామినేషన్లను సమర్పించడంతో మున్సిపల్ కార్యాలయం సందడిగా మారింది.

# మల్లేశం మృతికి ఎమ్మెల్యే సంతాపం

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గురువారం పాలకుర్తి మండలం బసంత్ నగర్‌లో పర్యటించారు. బసంత్ నగర్ సర్పంచ్ పర్షవేణి శ్రీనివాస్ తండ్రి మల్లేశం మృతి చెందిన విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






# హనుమంతునిపేట జాతరలో గాయత్రి కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




హనుమంతునిపేటలో ఘనంగా జరుగుతున్న సమ్మక్కసారలమ్మ జాతరలో పెద్దపల్లి గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయంగా ఉన్నాయి. గురువారం జాతరకు భారీగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యార్థులు పోలీసు శాఖకు చేదోడువాదోడుగా నిలిచారు. క్యూలైన్ల నిర్వహణ, భక్తులను అప్రమత్తం చేయడం, రక్షణ చర్యలలో చురుగ్గా పాల్గొని తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. విద్యార్థుల క్రమశిక్షణను, సేవలను భక్తులతోపాటు పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ బుద్దె మల్లేష్, ఎ ఎస్ ఐ తిరుపతి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే జాతర కమిటీ చైర్మన్ సుధాకర్ రావు, సర్పంచ్ పడాల శ్రీనివాస్ గౌడ్, కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం ఎ సమద్, అధ్యాపక బృందం విద్యార్థులను కొనియాడారు. సమాజ సేవలో విద్యార్థులు ముందుండడం గర్వకారణమని వారు పేర్కొన్నారు.

# పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి అరుదైన, సంక్లిష్టమైన శస్త్రచికిత్సలకు నిలయంగా మారుతోంది. తాజాగా ఇద్దరు మహిళలకు వైద్యులు అత్యంత నైపుణ్యంతో శస్త్రచికిత్సలు నిర్వహించి ప్రాణాపాయం తప్పించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన 46 ఏళ్ల మహిళ గర్భసంచిలో అధిక మొత్తంలో గడ్డలు ఏర్పడి తీవ్ర రక్తస్రావం, నొప్పితో ఆసుపత్రిలో చేరారు. గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ పేషెంట్‌ను నిశితంగా పరీక్షించి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. డాక్టర్ అనసూయ నేతృత్వంలో డాక్టర్ రవళిక, డాక్టర్ కృష్ణవేణిలతో కూడిన వైద్య బృందం అత్యవసర శస్త్రచికిత్సను పూర్తి చేసి గర్భసంచిని, అందులోని గడ్డలను విజయవంతంగా తొలగించారు. మరో కేసులో, 23 ఏళ్ల మహిళ గత రెండేళ్లుగా కుడివైపు కడుపునొప్పితో బాధపడుతుండగా, పరీక్షల్లో గాల్ బ్లాడర్ (పిత్తాశయం) నెక్ వద్ద 13.5ఎంఎం పరిమాణంలో రాయి ఉన్నట్లు తేలింది. మూడు నెలల క్రితమే సిజేరియన్ అయిన ఈ బాలింత పరిస్థితిని పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప సురేందర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన సూపరింటెండెంట్, ఆమెకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రాము, డాక్టర్ స్వాతి బృందం అధునాతన పద్ధతిలో 'లాప్రోస్కోపిక్ కొలాసిస్టెక్టమీ' సర్జరీని విజయవంతంగా పూర్తి చేశారు. సంక్లిష్టమైన ఈ రెండు శస్త్రచికిత్సలను సమర్థవంతంగా నిర్వహించిన వైద్యులందరినీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం నవజాత శిశు కేంద్రం, 2డి ఎకో, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ, రూట్ కెనాల్ వంటి అత్యాధునిక సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ఈ కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సేవలలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా తనను సంప్రదించవచ్చని సూపరింటెండెంట్ పేర్కొన్నారు.



చొప్పదండి వార్త



# నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ పమేల సత్పతి

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేయాలని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు స్పష్టంగా వివరించాలని తెలిపారు. చొప్పదండి వార్డు స్థానాలకు అప్పటివరకు దాఖలైన నామినేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు నామినేషన్ పత్రాలను పరిశీలించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు



అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట చొప్పదండి మున్సిపల్ కమిషనర్ తోడేటి మనోహర్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ పాలూరు సిబ్బంది పాల్గొన్నారు.

## మండల స్థాయి సీఎం బాలికల పోటీలు ప్రారంభం

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల స్థాయి సీఎం కప్ బాలికల పోటీలను గురువారం మండలంలోని తాటిపల్లి ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో మండల విద్యాధికారి జయసింహారావు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల ద్వారా మానసిక ఆరోగ్యం, శారీరక దృఢత్వం పెంపొందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఇందులో భాగంగానే సీఎం కప్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, వ్యాయామ ఉపాధ్యాయులు విశ్వప్రసాద్ ,అంజయ్య, బాబా లక్ష్మి ,గంగసాగర్ ,శేఖర్, మధులిక, అనిల్ ,నవీన్, శ్రావణి తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు,

## సమ్మక్క జాతరకు బారులు తీరిన భక్తులు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలో ఏర్పాటు చేసిన సమ్మక్క సారక్క జాతరకు భక్తులు బారులు తీరారు ఉదయం నుండి అమ్మవారి లను దర్శించుకునేందుకు చొప్పదండి పట్టణంతోపాటు పలు గ్రామాల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తున్నారు వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు ఇద్దరు అమ్మవార్లకు ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకుంటున్నారు భక్తులకు అసౌకర్యాలు కలగకుండా సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ చీకట్లో లచ్చయ్య ఆధ్వర్యంలో అందరి సభ్యుల సహకారంతో పలు ఏర్పాట్లను చేపట్టారు

## గద్దెకు చేరుకున్న సమ్మక్క

మొగుళ్లపల్లి, జనవరి 29, ప్రభాత వార్త:

మండలంలోని ముల్కలపల్లిమొగుళ్లపల్లి గ్రామాల మధ్యనున్న జరిగేమినీ సమ్మక్కసారలమ్మ జాతరలో భాగంగా గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి కంకవనాన్ని గద్దెల పైకి తీసుకోచ్చారు. అలాగే సాయంత్రం బంగ్లాపల్లె రోడ్డు నుండి గోవిందరావుపేట మండలం ఇప్పలగూడెం గ్రామం నుంచి వచ్చిన పూజరులు దనసారి సాంబరావు, దనసారి గట్టయ్యలు సమ్మక్క దేవతను గిరిజన సంప్రాదాయ ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు చప్పుళ్లతో బాణాసంచా పేల్చుతూ శివసత్తుల పూనకాలతో జేజేల నినాదాలతో సమ్మక్కను గద్దెకు తీసుకోచ్చారు. సమ్మక్క గద్దెకు చేరుకోవడంతో కాలినడక వచ్చిన భక్తులు, వాహనాలు ఎడ్లబండ్లలో వచ్చి భక్తుల రాకతో జాతర ప్రాంగణం రద్దీగా మారింది. జాతర పరిసరాలు సందడిగా మారాయి. అమ్మవార్లను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జాతర ప్రత్యేక అధికారి బాలకృష్ణ దర్శించుకున్నారు...

## తుంగూరు గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన సిటిజన్ రైట్స్ కౌన్సిల్ బృందం

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో సిటిజన్ రైట్స్ కౌన్సిల్ బృందం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. సి ఆర్ సి బృందం వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చిన నిధుల ఖర్చు వివరాలు తెలుసుకునేందుకు దరఖాస్తు చేసుకొని రికార్డులు తనిఖీ చేయగా గ్రామపంచాయతీ అక్రమాలు బయటపడినట్లు తెలిపారు. సి ఆర్ సి బృందం తనిఖీలలో 2014 నుండి 2023 వరకు పలు కీలక రికార్డులు మాయమైనట్టు గుర్తించామని సి ఆర్ సి బృందం వారు తెలిపారు. మాయమైన రికార్డులపై ఎఫ్ఐఆర్ చేయని వైనం, కనీసం ఉన్నత అధికారులు కూడా రికార్డుల భద్రత పైన ఫిర్యాదు చేయని తీరు, రికార్డుల భద్రతపై కనీసం ఉన్నతాధికారుల కూడా పై స్థాయి అధికారులు ఫిర్యాదు చేయని కార్యాలయ సిబ్బంది అని తెలిపారు. సి ఆర్ సి బృందం ఈ విషయం పైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు తెలిపారు. సి ఆర్ సి బృందం తనిఖీ సభ్యులకు పూర్తిగా సహకరించి వారు అడిగిన రికార్డులన్నీ చూపించినట్టు కార్యదర్శి తెలిపారు. సి ఆర్ సి తనిఖీ బృందంలో పాల్గొన్న వారు గుడ్ల శివకుమార్, నేవూరి రత్నాకర్, భూక్యా చరణ్కాంత్, భూక్యా చంద్రకాంత్, తుమ్మ గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలి

### కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

భూపాలపల్లి రూరల్, జనవరి 29, ప్రభాతవార్త

పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని నిజామాబాద్ సిపి పోతరాజు సాయి చైతన్య అన్నారు. గురువారం సాయి చైతన్య జన్మదిన పురస్కరించుకొని కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గాంధీనగర్ ఎం జె పి ఆశ్రమ పాఠశాలలో 70 మంది పదవ తరగతి విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రి ప్యాడ్ లుపెన్నులు బహుకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల సమయం దగ్గర పడుతుందని ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో 10వ తరగతి ఒక మైలురాయని కష్టపడి ఇష్టంగా చదివితే మంచి మార్కులు సాధించవచ్చన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా కష్టపడి చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని కన్న తల్లిదండ్రులు ఎంతో ఆనందిస్తారని విద్యార్థులకు సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సిపి సాయి చైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు పరీక్ష సామాగ్రి అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం సిఐ కరుణాకర్ రావు, భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్, గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఎం జె పి పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, ఆవుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరినామ సంకీర్తన

చొప్పదండి ప్రభాతవార్త,



కరీంనగర్ లోని శ్రీ వేంకటేశ్వరా బ్రహ్మోత్సవాల కమిటి ఆహ్వాన మేరకు చొప్పదండి పట్టణ హనుమాన్ సాయి భజనమండలి సేవా సమితి బృందం హరినామ సంకీర్తనలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం అనంతరం ఆహ్వాన కమిటి భజనమండలి ప్రధాన సభ్యులు పిట్టల రఘు,దండె లింగన్న, లావణ్య దూస రాము,లావణ్య దంపతులను సన్మానముతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దండె కొంరయ్య, గాజుల రాజ్ కుమార్, మంచికట్ల మల్లేశం, సీపెల్లి రాజు,బత్తుల రవి, దూస లక్ష్మినర్సయ్య, కొక్కుల వెంకన్న, మహిళా సేవా సమితి సభ్యులు.. దూస శారధ, బ్రహ్మణపెల్లి లత,దండె జమున, గుర్రం అరుణ, దండె రమా, కొక్కుల వాణి, సిరిపురం భారతి,వెంగళ భారతి, తదితరులు పాల్గొన్నారు

## ఆకట్టుకున్న ఆల్ ఫోర్స్ విద్యార్థుల సమ్మక్క జాతర ప్రదర్శన

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆల్ ఫోర్స్ , ఎన్ ఎస్ వి పాఠశాలలో విద్యార్థులు గురువారం నిర్వహించిన సమ్మక్క సారలమ్మ జాతర ప్రదర్శన పలువురునీ ఆకట్టుకుంది, వన దేవతలకు ఇష్టమైన బంగారాన్ని జోకీగా తీసుకువచ్చి అందరికీ పంచిపెట్టి సమ్మక్క సారక్క జాతర విశిష్టతను వివరించి కళా ప్రదర్శన నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థులు మేడారంలో జరుగుతున్న జాతరను తలపించే విధంగా సాంప్రదాయ దుస్తులు ధరించి సమ్మక్క సారక్క వేషధారణలో కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపాల్ కొనియాడారు, ఇటువంటి ప్రదర్శనలు ద్వారా సాంస్కృతిక విలువలు సాంప్రదాయాలపై మరింత అవగాహన పెరుగుతుందని అన్నారు, కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సమ్మక్క జాతరలో హెల్త్ క్యాంప్

చొప్పదండి ప్రభాతవార్త, చొప్పదండి




పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర లో చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది హెల్త్ క్యాంపును నిర్వహించారు జాతరకు వచ్చే భక్తులకు అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అయితే తక్షణమే వైద్య సేవలను అందించేందుకు వారు శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ ఆసుపత్రి సిహెచ్ఓ ఎం వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి ఎంఎల్ హెచ్ పి సమత ఏఎన్ఎంలు సునీత కనక లక్ష్మి ఆశ వర్కర్లు ఉమా శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# వేములవాడలో ఊపందుకున్న నామినేషన్ల దాఖలు

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ మున్సిపల్ ఎన్నికలకు రెండో రోజు నామినేషన్ దాఖలు ఊపందుకున్నాయి. మున్సిపల్‌లోని 28 వార్డులకు భారీ సంఖ్యలో గురువారం నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేషన్లకు నేడు చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు వచ్చే అవకాశం ఉంది. మొదటి రోజు 16 నామినేషన్లు దాఖలు కాగా, రెండవ రోజు 90 నామినేషన్లు దాఖలు అయ్యాయి. దీంతో మొత్తంగా 106 నామినేషన్లు దాఖలు అయ్యాయి. కాంగ్రెస్ 28, బిజెపి 24, బిఆర్ఎస్ 21, జనసేన 5, సిపిఐ 2, బిఎస్పి 1, ఇండిపెండెంట్లు 9గా నమోదు అయ్యాయి. గురువారం ఏకాదశి మంచిరోజు కావడంతో భారీగా నామినేషన్లు వచ్చాయి. మున్సిపల్



పరిధిలోని మొత్తం 28 వార్డులలో 40వేల పైచిలుకు ఓటర్లు ఫిబ్రవరి 11న ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.




## ఘనంగా మాక్ పార్లమెంట్ నిర్వహణ

**ప్రభాత వార్త, వేములవాడ రూరల్:**






ప్రజాస్వామ్య విధానాలు, ప్రజాస్వామ్యంలో చట్టాల రూపకల్పనపై ప్రభుత్వాన్ని చట్టసభలు ఏ విధంగా నియం త్రణ చేస్తాయనే అంశం పై హన్మాజి పేట జెడ్ పిహెచ్ ఎస్ పాఠశాలలో గురువ్నార మాక్ పార్లమెంట్ నిర్వహిం చారు.ప్రజాస్వామ్యం అనేది అత్యుత్తమ ప్రభుత్వ విధానమని ప్రజాస్వామ్య విధానాల గురించి, రేపటి భావిభారత పౌరులైన విద్యార్థులకు అవగాహన కల్పించడం, వారిని ప్రత్యక్ష భాగస్వాములు చేయడం ఈ మాక్ పార్లమెంట్ నిర్వహణ యొక్క ఉద్దేశమని ప్రధానోపాధ్యాయులు చిట్నేని శ్రీకాంత్ రావు తెలిపారు. ఈ మాక్ పార్లమెంట్ లో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నలు, విమర్శలకు అధికార పక్షం అంతే దీటు గా సమాధానం చెప్పారు. సోషల్ మీడియా వల్ల విద్యార్థులు తీవ్ర దుష్పరినామాలు ఎదుర్కొంటున్నందున 15 సంవత్సరాల లోపు విద్యార్థులకు సోషల్ మీడియా ను నిషేదించాలనే బిల్లును సభ మూజువాణి ఓటు తో ఆమోదించింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ జంకె మధు, వార్డు సభ్యులు మనోజ్, ఏపిపిసి చైర్మన్ జంకె లావణ్య మల్లేశం, చిలుక ప్రభాకర్,విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ గురువారం పరిశీలించారు. హెల్ప్ డెస్క్, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సందర్శించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, నోడల్ అధికారులు గీత, నవీన్ కుమార్, భారతి, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, టీపీఓ అన్సార్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పూదరి శ్రీనివాస్ తండ్రి లక్ష్మిరాజం నారోగ్యంతో మరణించగా బీఆర్ఎస నాయకులతో కలిసి మాజీ ఎంపీపీ గంగం స్వరూపారాణిమహేష్,మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య పూదరి శ్రీనివాస్ ను గురువారం పరామర్శించి ప్రగాసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మానాల సర్పంచ్ బుర్ర శంకర్ గౌడ్, నాయకులు బాధనవేణి రాజారాం, లక్కాకుల రమేష్ తో పాటు తదితరులుపాల్గొన్నారు.

## నేడు సనుగులలో పౌర హక్కుల దినోత్సవం

**చందుర్తి ప్రభాత వార్త:**

చందుర్తి మండలం సనుగుల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తాహాసిల్దార్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి పరిశీలించారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలను పక్షపాత రహితంగా, పారదర్శకంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉంచాలని, నామినేషన్ల దాఖలులో గందరగోళం తలెత్తకుండా కౌంటర్ల వద్ద తగిన సిబ్బందిని నియమించాలని, భద్రతా ఏర్పాట్లు మరింత పటిష్టంగా ఉండాలని ఆదేశించారు.

## కంపు కొడుతున్న కుంట నీరు..

**-శుద్ధి చేయకపోతే రోగాల బరిన పడే అవకాశం..**

**-ప్రభుత్వం స్పందించాలని కోరుతున్న గ్రామస్తులు..**

**ప్రభాతవార్త కోనారావుపేట:**



కంపు కొడుతున్న ఊరకుంట శుద్ధి చేయకపోతే రోగాలభరిన పడే అవకాశం ఉందని గ్రామస్తులు కోరుతున్నారు కొనరావుపేట మండలం నిమ్మపెల్లి ఊరకుంట ఇండ్ల మధ్యలోనే ఉండడంతో ఆ కుంటలోకి మురికి నీరు ప్లాస్టిక్ వ్యర్ధ పదార్థాలు చేరి ఆ ప్రాంతంలోని ఉన్న ఇళ్లలోకి మురికి వాసన దోమల బెడద ఉండడంతో రోగాల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ కుంట నీటిని పశువులు త్రాగుతున్నాయని అవి త్రాగుతే పశువులకు రోగాలు వస్తాయని వెంటనే ప్రభుత్వం ఊరకుంటను శుద్ధిచేసి మురికి నీరుకు ప్రత్యేక ఇంకుడు గుంటను నిర్మించాలని మురికి నీరు కుంటలోకి చేరవని వెంటనే ప్రభుత్వం ప్రత్యేక నిధులతో ఊరు కుంటను శుద్ధి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

## ఎస్సీ.ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నూతన కార్యవర్గం





**చందుర్తి ప్రభాతవార్త:**

చందుర్తి మండల ఎస్సీ.ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ సమావేశం జిల్లా ఉపాద్యక్షులు కట్కూరి ముఖేష్ ఆద్యక్షతన గురువారం చందుర్తి మండల కేంద్రంలో జరిగింది, ఇందులో చందుర్తి మండల ఎస్సీ.ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అద్యక్షులుగా మోరే కుమార్ తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధాన కార్యదర్శిగా గంగాధర రమేష్ మూడపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మహిళా అద్యక్షురాలిగా నాతరి నాగమణి, కోశాధికారిగా గా బండ శంకర్ జిల్లా కార్యదర్శులుగా కోరెపు శ్రీనివాస్, బండ నర్సయ్య రాకం రవికుమార్ ల ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అలాగే కార్యవర్గ సభ్యులుగా బి సరస్వతి రోండి చంద్రకళ ఎన్నికయ్యారు,ఈ సందర్భంగా నూతన అద్యక్షులు మోరె కుమార్ మాట్లాతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డి.ఏ లను ప్రకటించి పి.ఆర్.సి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూకలమర్రిలో బీసీటీపీ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రభాత వార్త, వేములవాడ రూరల్**



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి లోకిని కిషన్ బీసీటీప క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బీసీటీప జిల్లా అధ్యక్షులు పులి రామ్ గోపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతుమన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డిఎ, జిపిఎఫ్ సరెండర్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యా యులు అశోక్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**చందుర్తి, జనవరి ప్రభాతవార్త:**

అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్సై రమేష్ గురువారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం ఆశీరెడ్డిపల్లి గ్రామ శివారులోని ఒర్రెల నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నట్లు సమాచారం తో పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకొని అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టీ ఎస్ 21 జె 4512 నంబర్ గల ట్రాక్టర్ ను సీజ్ చేయడంతో పాటు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అట్టపెల్లి సాయికుమార్ ని అరెస్టు చేసే రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

# మంథని వార్త

## మున్సిపల్ ఖజానా నింపుతున్న పుర ఎన్నికలు

మంథని ప్రభాతవార్త ;

ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి నోటిఫికేషన్ వెలువడిన నేపధ్యంలో ఒక్కసారిగా మున్సిపల్ ఖజానాకు డబ్బులు కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయి. నామినేషన్ల పర్వం ప్రారంభం కావటంతో మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహులు క్యూ కట్టి మరి డబ్బులు మున్సిపాలిటీకి చెల్లిస్తున్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులు వారికి మద్దతు , ప్రతిపాదన చేసేవారు ఇంటి పన్ను తో పాటు నల్ల పన్ను సైతం క్లియర్ ఉండే విధంగా నిబంధనలు ఉండటంతో అభ్యర్థులతో పాటు వారికి మద్దతు తెలుపుతున్న వారు బకాయిలు ఉన్న ఇంటి పన్నులు చెల్లిస్తున్నారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి వ్యక్తి వారికి ప్రతిపాదన చేస్తున్న వారు సైతం మున్సిపల్ ఆఫీసు నుండి నో డ్యూస్ సర్టిఫికెట్ తీసుకోవాలని నిబంధన ఉండటంతో ప్రతి ఒక్క వ్యక్తి తనతో పాటు ప్రతిపాదన చేస్తున్న వ్యక్తి కూడా నో డ్యూస్ సర్టిఫికెట్ సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. మున్సిపల్ అధికారులు దీనికోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయగా అక్కడ అభ్యర్థులు,



ప్రతిపాదకులు క్యూ కట్టి మున్సిపాలిటీకి డబ్బులు చెల్లిస్తున్నారు. దీనితో మున్సిపాలిటీకి భారీగా డబ్బులు జమవుతున్నాయి. ఇంతకాలం ఇంటి పనులు చెల్లించాలంటూ మున్సిపల్ సిబ్బంది వారి ఇంటి చుట్టూ తిరిగిన రేపు, మాపు అంటూ తిప్పి పంపినవారు మున్సిపల్ ఎన్నికల పుణ్యమా అని వారే వచ్చి మున్సిపల్ కార్యాలయంలో డబ్బులు చెల్లిస్తున్నారు. కేవలం నామినేషన్ మొదటి రోజునే దాదాపు లక్ష కు పైగా డబ్బులు మున్సిపాలిటీ జమ కావడం విశేషం.

## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

సింగరేణి యాజమాన్యానికి సమ్మె నోటీసు

ఐఎఫ్టుయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న పటేల్

రామగిరి ప్రభాతవార్త:

నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న పటేల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆయన, రామగుండం ఆర్జీ 3, ఏఎల్పి, జి ఎం. కొలిపాక నాగేశ్వరరావు కు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ నుండి అమలు చేయబోతున్నారనీ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మెలో అన్ని రంగాల కార్మికులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ హయంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చవద్దని కేంద్ర కార్మిక సంఘాలు ఎంత హితవు పలికిన పేడదోవన పెట్టారన్నారు. బీహార్ ఎన్నికల తర్వాత మరింత వేగం పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గంలో ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ, తమ విధానాలు అమలు చేయడం బిజెపి



లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సంఘటిత, అసంఘీత కార్మికులు వీధుల్లోకి వచ్చి బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించాలన్నారు. లేదంటే బిజెపి ప్రభుత్వం మరింత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుం దన్నారు. పోరాడి సాధించిన 8 గంటలను 10 గంటలు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఫిబ్రవరి 12 , న సమ్మెకు రాష్ట్రంలో ప్రధానంగా సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు ముందుండి పోరాడి సమ్మె విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి సి డబ్ల్యూ యు నాయకులు నాగరాజు, రాకేష్, రవీందర్, శివ, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మైదంబండ వనదేవతలను దర్శించుకున్న జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల పరిధిలోని మైదంబండ శ్రీ సమ్మక్కసారలమ్మ, వేల్పమ్మ దేవతలను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం ప్రేమలత దంపతులు గురువారం దర్శించుకున్నారు. జాతర సందర్భంగా ఆలయానికి చేరుకున్న వీరు వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సమ్మక్కసారలమ్మ, వేల్పమ్మ దేవస్థాన కమిటీ సభ్యులు చొప్పరి సదానందం ప్రేమలత దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భక్తులందరికీ ఆ దేవతల ఆశీస్సులు ఉండాలని, జాతర విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ పిట్టల రామస్వామి, వార్డు సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు

ఎంపీడీవో శైలజ రాణి

**రామగిరి ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు రాబోయే వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బంది లేకుండా ఫిబ్రవరి 2 తేదీ నుండి 20వ తేదీ వరకు రామగిరి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో త్రాగునీటికి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో శైలజ రాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 2న రత్నాపూర్, లొంక కేశారం, ఫిబ్రవరి 9న పన్నూర్, 10, తేదీ న కల్వచర్ల 11, తేదీ న నాగ పెల్లి 12, తేదీ న నవబుపేట, బేగంపేట 13, తేదీ న ఆదివారం పేట, లద్నాపూర్, 17, తేదీ న రాజాపూర్ , బుధవారం పే18, తేదీన సింగిరెడ్డి పల్లె, చందనాపూర్ 19, తేదీన ముస్త్యఫిబ్రవరి 20, న సుందిళ్ల, గ్రామ పంచాయతీలలో త్రాగునీటి కి సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## రక్తదానం ద్వారా అనేక ప్రాణాలు కాపాడవచ్చు

-రక్తదానం మహాదానం

-జేఎన్టీయూ ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్

రామగిరి ప్రభాతవార్త:



రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చుని, రక్త దానం మహాదానమని, మంథని జె ఎన్టియు ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ అన్నారు. గురువారం జేఎన్‌టీయూ కళాశాల ప్రాంగణంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణు వర్ధన్, వైస్ ప్రిన్సిపాల్, ఎం. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చుని, ముఖ్యంగా అత్యవసర వైద్య అవసరాలకు రక్త నిల్వలు ఎంతో అవసరమని, ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయాలని, రక్తదానం మహాదానమని, సమాజహితానికి ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రెడ్ క్రాస్ సిబ్బందిని కళాశాల యజమాన్యం అభినందించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్తలు కదాసి సదానందం, ఇందారం మహేంద్ర, గూడ శ్రీధర్, పట్టం కావ్య , ఇందారం అరుణ్, సుమతి, పి. తిరుపతి, పిడి , కృష్ణారెడ్డి మరియు విద్యార్థి వాలంటరీలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పైన అవగాహన కలిగి ఉండాలి

మంథని ప్రభాతవార్త ;



ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత పైన అవగాహన కలిగి ఉండాలని పెద్దపెల్లి జిల్లా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిఖిల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణం జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలలో రోడ్డు భద్రత పైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పైన అవగాహన కలిగి ఉండడం మంచిదని ఆయన పేర్కొన్నారు. రోడ్డు దాటే క్రమంలో జీబ్రా కాసింగ్ వాడాలని, మైనర్లు ద్విచక్ర వాహనాలను నడప రాదని ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం గీట్ల భరత్ రెడ్డి, ఉపాధ్యాయులు పోచయ్య, మాధవి, ఉమా మహేష్, కేశవ్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ3 జిఎంను కలిసిన బిట్టుపల్లి గ్రామస్థులు

మంథని రూరల్ ప్రభాతవార్త;



మంథని మండలం బిట్టుపల్లి గ్రామ సర్పంచ్ పోగుల లావణ్య మహేందర్ తో పాటు గ్రామస్థులు గురువారం ఆర్జీ 3 జిఎం ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో రామాలయం నిర్మాణం తో పాటు వాటర్ ప్లాంట్, వాటర్ ట్యాంక్, స్ట్రీట్ లైట్స్ యువతకు ఉపాధి కల్పించే విధంగా చూడాలని వారు జిఎంను కోరారు . జిఎం సమస్యలను విని సానుకూలంగా పరిష్కారానికి సహకరిస్తానని సర్పంచ్ కు గ్రామభివృధికి తోడ్పడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోగుల సాగర్, చిలివేరి మల్లయ్య, దేవ సమ్మయ్య, చేరుకుతోట భగత్, పోగుల సురేందర్, గువ్వల రమేష్ , పెనగొండ అభిషేక్, దేవ మనోహర్, వేముల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు 56 నామినేషన్లు దాఖలు

మంథని ప్రభాతవార్త ;



మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మంథని మున్సిపాలిటీ లోని 13 వార్డులకు రెండో రోజు గురువారం 56 నామినేషన్ దాఖలు అయినట్టు మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. దీనిలో భాగంగా ఒకటో వార్డులో 4, రెండో వార్డులో 3, మూడో వార్డులో 6, ఐదవ వార్డులో 7, ఆరవ వార్డులో 1, ఏడవ వార్డులో 2, ఎనిమిదవ వార్డులో 8, 9వ వార్డులో 9 , పదో వార్డులో 3, 11వ వార్డులో 6, 12వ వార్డులో 3, 13వ వార్డులో 4 మొత్తం 56 ఒక నామినేషన్లు తెలిపారు. కాగా వీటిలో కాంగ్రెస్ పార్టీ నుండి 28, టిఆర్ఎస్ పార్టీ నుండి 18, బిజెపి నుండి ఆరు, స్వతంత్రులు నలుగురు దాఖలు చేసినట్టు అని తెలిపారు.

# వనం నుండి జనంలోకి వచ్చిన సమ్మక్క సారలమ్మలు

**చిట్యాల, జనవరి 29 ప్రభాతవార్త:**

మండలంలోని వెంచరామి, కాల్వపల్లి గ్రామ శివారు మానేరు వాగు వద్ద జరుగుతున్న పూరేడు గుట్ట మినీ మేడారం జాతర గురువారం జోరు అందుకుంది. సమ్మక్క సారలమ్మలు వనం విడిచి జనంలోకి చేరారు. భక్తుల మొక్కులను అందుకునేందుకు అమ్మవారలు ప్రత్యేక పూజల అనంతరం జాతర గద్దెలకు చేరారు. బుధవారం రాత్రి 9:30 గంటలకు సారలమ్మ గద్దెలకు చేరి దర్శనమిచ్చారు. గురువారం సమ్మక్క మధ్యాహ్నం ప్రత్యేక పూజల అనంతరం గద్దెలకు చేరి కొలువుదీరారు. పూరేడు గుట్ట మినీ మేడారం జాతర కు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై అమ్మవార్లను దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో విరాజిల్లాలని ఆకాంక్షించారు. అమ్మవార్ల చేరికతో భక్తజనం పులకరించిపోయారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మొక్కులు సమర్పించుకొని, కానుకలు వేశారు. ప్రతి రెండేళ్లకోసారి జరిగే పూరేడు గుట్ట మినీ మేడారం జాతరకు పెద్దపల్లి జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కరీంనగర్ జిల్లా ల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి తమ మొక్కులు సమర్పించుకోవడం జరుగుతూ ఉంటుంది. ఈ



ఏడాది సుమారు లక్షకు పైగా భక్తులు జాతరకు చేరుకొని అమ్మవార్లను దర్శించుకుంటున్నట్లు జాతర కమిటీ చైర్మన్ నాయని స్వామి, కమిటీ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే వెంట తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, గిద్ద ముత్తారం సర్పంచ్ బుర్ర చంద్రశేఖర రవీందర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, మాజీ సర్పంచ్ పోలవేన పోషాలు, ఉప సర్పంచ్ నాయకులు, కార్యకర్తలు , భక్తులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో బిజెపి విజయ శంఖారావం

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు రావు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రంలో బిజెపి విజయ శంఖారావం సంకల్ప సభను నిర్వహిస్తున్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొనగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ పాల్గొంటున్నారు. కాగా గత నాలుగు రోజుల క్రితం జగిత్యాల పట్టణనికి చెందిన వ్యాపారవేత్త కొండ లక్ష్మణ్ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చంద్రరావు సమక్షంలో బిజెపిలో చేరారు. కాగా శుక్రవారం జగిత్యాల లలో నిర్వహించే బహిరంగ సభలో కొండ లక్ష్మణ్ భార్య కొండా అరుణ బిజెపిలో చేరనుంది జగిత్యాల మున్సిపల్ చైర్మన్ స్థానం బీసీ మహిళా రిజర్వు కావడంతో కొండ అరుణ బిజెపిలో చేరి జగిత్యాల మున్సిపల్ చైర్మన్ పదవి ఆశిస్తున్నట్లు సమాచారం.

## రెండో రోజు 20 నామినేషన్లు

**భూపాలపల్లి, జనవరి 29, ప్రభాతవార్త**

భూపాలపల్లి పురపాలక సంఘం ఎన్నికల సందర్భంగా గురువారం పలు వార్డులలో 20 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి నుండి ఆరుగురు, కాంగ్రెస్ నుండి ఒక్కరు, బిఆర్ఎస్ నుండి తొమ్మిది మంది, సిపిఐ నుండి ఒక్కరు, ఇండిపెండెంట్ గా ఇద్దరు గురువారం మున్సిపల్ కార్యాలయంలోని ఎన్నికల అధికార్లకు తమ నామినేషన్లను అందజేయడం జరిగింది. కాగా ఈనెల 28న నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయి ఇప్పటివరకు రెండు రోజులలో 24 నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజు శుక్రవారం కాగా ఎక్కువ సంఖ్యలో నామినేషన్ వేసే అవకాశాలు ఉన్నాయి.

## యూరియా ఆప్‌పై అవగాహన

**బయ్యారం, జనవరి29, ప్రభాతవార్త:**

బయ్యారం మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నూతన యూరియా ఆప్ వినియోగం, అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, ఎంపీడీవో దీపిక, వ్యవసాయ అధికారి రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజు ఆప్ వినియోగం ద్వారా లభించే ప్రయోజనాల గురించి వివరించారు. క్షేత్రస్థాయి అధికారులు వెంటనే సర్పంచ్‌లకు సమాచారం అందించి ఆప్ వివరాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ యువత రైతులకు ఆప్ వినియోగంపై శిక్షణ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగం రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా నూతన యూరియా ఆప్ వినియోగంపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించారు.



## రెండవ రోజు 103నామినేషన్‌లు దాఖలు

**మహబూబాబాద్ అగ్రికల్చర్, జనవరి29, ప్రభాతవార్త:**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్‌లో భాగంగా రెండవ రోజు గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటీకి ఆయా పార్టీల నుండి 103నామినేషన్‌లు దాఖలైయ్యాయి. మొదటి రోజు 10నామినేషన్‌లు దాఖలు కాగా మొత్తంగా మహబూబాబాద్ మున్సిపాలిటీకి ఇప్పటి వరకు 113నామినేషన్‌లు దాఖలు అయ్యాయి. కాగా నేడు చివరి రోజు నామినేషన్‌ల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉండనుంది.

## ఉచిత కుట్టుమిషన్ అందజేసిన రోటరీక్లబ్

**మహబూబాబాద్ టౌన్, జనవరి29, ప్రభాతవార్త:**

గీతా భారతి ఉచిత కుట్టుమిషన్ నిర్వాహకులకు మహబూబాబాద్ రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్‌ను గురువారం స్థానిక శ్రీరాం నగర్ బిసి కాలనీలో క్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్‌కుమార్ చేతుల మీదుగా అంజేశారు. ఈ సందర్భంగా సీనియర్ రొటేరియన్లు వద్దుల సురేందర్‌రెడ్డి, బిక్కి వెంకటేశ్వర్లతో కలిసి మాట్లాడుతూ సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు రోటరీక్లబ్ నిరంతర సేవలు కొనసాగిస్తుందన్నారు. నిరుపేద విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల అభ్యున్నతే ధ్యేయంగా రోటరీక్లబ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా గీతాభారతి ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రానికి కుట్టుమిషన్‌ను అందజేసినట్లు తెలిపారు. సమాజంలో పేద, మధ్యతరగతి మహిళలు ఆర్థిక స్వాలంభనతో గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు రోటరీక్లబ్ నిత్యం ప్రయత్నిస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ ట్రెజరర్ రొటేరియా శంతన్ రామరాజు, బోయినిపల్లి సతీష్‌రావు, వనమాల సురేష్‌తో పాటు కుట్టుమిషన్ శిక్షకురాలు కోరేబోయిన జ్యోతి, గోదాదేవి, నిరోషా, స్పందన, నవిత, దీక్షత, సులోచన, జ్యోతి, గౌతమి, ఆసియా, మమత, శ్రీలత, రాణి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**చిట్యాల, జనవరి 29 ప్రభాతవార్త:**

బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎస్సై శ్రావణ్ కుమార్ లు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారిని మల్లేశ్వరి సూచనల మేరకు మండలంలోని వెంచరామి పూరేడు గుట్ట సమ్మక్క సారలమ్మ మినీ జాతరలో బాల్య వివాహాల నిర్మూలన పై మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో స్టాల్స్ నిర్వహించి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎస్సై శ్రావణ్ కుమార్, మహిళా సాధికారత కేంద్రం ఇన్చార్జి మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మాట్లాడుతూ బాల్యవివాహాలు సమాజాభివృద్ధికి అవరోధంగా మారాయని అన్నారు. బాల్యవివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం జెండర్ స్పెషలిస్ట్ అనూష మాట్లాడుతూ బాలికల రక్షణ, విద్యా ప్రాముఖ్యత, మహిళా సాధికారత అంశాలపై విద్యార్థులకు, భక్తులకు అవగాహన కల్పించారు. బేటీ బచావో.. బేటీ పడావో అనే నినాదంతో జాతరలో వినూత్నంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సుమారు 5వేల మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారత సిబ్బంది మమత, సురేష్, పోలీస్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, భక్తులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

## రెండవ రోజు 40 నామినేషన్లు దాఖలు

**ధర్మపురి, ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండవ రోజు గురువారం 38 మంది అభ్యర్థులు 40 నామినేషన్లను దాఖలు చేశారు. ఉదయం 10 గం. నుండి సాయంత్రం 5 గం. మధ్యన వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ మద్దతు దారులతో కలిసి, డప్పు చప్పుళ్లతో ర్యాలీగా వెళ్లి తమ నామినేషన్లను దాఖలు చేశారు. 16 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు 17 నామినేషన్లను దాఖలు చేయగా, 10 మంది బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు 11 నామినేషన్లు, 8 మంది బిజెపి పార్టీ అభ్యర్థులు 8 నామినేషన్లు ,నలుగురు స్వతంత్ర అభ్యర్థులు 4 నామినేషన్లను దాఖలు చేశారు. ఎన్నికల అధికారులు నామినేషన్లను పరిశీలించి, స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఇట్టి పక్కకు సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించగా, సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై లు మహేష్, ఉదయ్ కుమార్, సతీష్, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## వైభవంగా విష్ణు సహస్ర పారాయణం

**ధర్మపురి, ప్రభాతవార్త:**



భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఆవరణలోని శేషప్ప కళావేదికపై గురువారం విష్ణు సహస్ర పారాయణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో శారద మహిళా మండలి సభ్యులు, స్థానిక వైశ్య మహిళా మండలి సభ్యులు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం సామూహిక విష్ణు సహస్ర పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతి హైస్కూల్‌లో ఘనంగా రోడ్డు భద్రత అవగాహన సదస్సు

**రామగిరి, ప్రభాతవార్త:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం2026లో భాగంగా సెంటినరీ కాలనీలోని ప్రగతి హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పానుగంటి వంశీ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్, సీటుబెల్ట్ ప్రాముఖ్యత, అతివేగం వల్ల కలిగే నష్టాలపై వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, సిబ్బందితో కలిసి రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ అబ్బు కేశవరెడ్డి, జిల్లా రవాణా అధికారి రంగా రావు, ఉపాధ్యాయులు రవీందర్, వీర రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సజావుగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

**-ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**-సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ కేంద్రంలో పరిశీలన**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగుతుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు.ముందుగా నామినేషన్ కేంద్రాల్లో ఓటర్ జాబితా, రిజర్వేషన్ జాబితా, నో డ్యూ సర్టిఫికెట్, హెల్ప్ డెస్క్, అభ్యర్థుల కోసం చేసిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన జరగకుండా పర్యవేక్షణ జరపాలని అధికారులకు ఆదేశించారు. నామినేషన్ దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కులం ధృవీకరణ పత్రాల మంజూరులో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సిరిసిల్ల తహసీల్దార్ కు ఆదేశించారు.ఈ నెల 30 వరకు ఉదయం 10.30 గంటల నుంచి 05.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. నామినేషన్ కేంద్రంలోకి అభ్యర్థితో పాటు ఇద్దరికి మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ కేంద్రం



వద్ద 100 మీటర్ల వరకు రెండు వాహనాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. సిరిసిల్లలో 39 వార్డులకు సంబంధించి. 13 మంది ఆర్ఓలు, 13 మంది ఏఆర్ఓలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా నియమించామని తెలిపారు. ఎస్ఎస్టీ, ఎఫ్ఎస్టీ టీం లను నియమించామని విచారించారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నూతన బ్యాంకు ఖాతా, అఫిడవిట్, బలపరిచే వారి వివరాలు, మిగతా పత్రాలు సమర్పించాలని సూచించారు. జనరల్ అభ్యర్థులకు ఎన్నికల డిపాజిట్ రూ. 2500, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రూ. 1250 ఉందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సత్య ప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎన్నికల విధులకు సంబంధించి ఫ్లయింగ్ స్కాడ్, ఎస్.ఎస్.టి,ఎఫ్.ఎస్.టి, జోనల్ అధికారులు , అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్సర్వర్ ల తో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం గ్రామ ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉన్నదని, 50 వేలకు పైబడి ఉన్న నగదు కు సంబంధిత పత్రాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు ఏమి చేయాలి, ఏమి చేయకూడదు, స్పెషల్ టీమ్‌ల పాత్ర ఎలా ఉంటుందనే విషయాలపై వివరించారు. ఎన్నికలు నిష్పాక్షింగా నిర్వహించడంలో ఈ బృందాల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. జోనల్ అ అధికారులకు మేజిస్ట్రేట్ పవర్ అధికారాలు ఉంటాయని, వారికి వచ్చే సమాచారం, పౌరులు చేసే ఫిర్యాదుల ఆధారంగా వీరి కార్యాచరణ ఉండాలని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల నాయకులు పెట్టే ప్రలోభాలు, ఇచ్చే బహుమతులు, పంచే డబ్బులు, మద్యం వంటి వాటిపై కూడా ఈ ప్రత్యేక ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు దృష్టిసారించాలని సూచించారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, బూత్‌లు, ఎన్నికల ఏర్పాట్లు, ప్రక్రియను వీరు పరిశీలిస్తారని, అవసరమైతే స్థానిక అధికారులకు సలహాలు, సూచనలు, ఆదేశాలు ఇస్తారని పేర్కొన్నారు. ఫ్లయింగ్ స్కాడ్‌ల విధి నిర్వహణ ఎప్పటికప్పుడు కెమెరాలో రికార్డు అవుతుందని, ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని ఎం.సి.సి లోజోనల్ అధికారులు, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టిలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లఘించిన వారిపై తీసుకున్న చర్యలపై రోజువారీ నివేదిక అందించేలా సిబ్బందికి సూచనలు చేశారుఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, వారిని జి.పి.ఎస్ ట్రాక్ సిస్టం ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామని తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షి స్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్యం, లిక్కర్ తదితర



వస్తువులు పట్టుబడ్డ సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ వీడియో రికార్డ్ తప్పనిసరిగా చేయాలి తెలిపారు. రాజకీయ పార్టీల మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రి పై వీడియో సర్వేలెన్స్ టీమ్‌లు రికార్డు చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్కాడ్ టీమ్ లు సీజ్ చేసిన నగదును పోలీసులకు సమర్పించాలని, ఎఫ్.ఐ.ఆర్ నమోదు కాని నగదును డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ సెల్ కు సమర్పించాలని తెలిపారు. ఈ సెల్ తగిన ఆధారాలను పరిశీలించి నేరారోపణ లేకపోతే ఆ నగదు ను సంబంధిత వ్యక్తులకు అందజేస్తారు. ఏ రకంగాను ప్రజలను ప్రలోబాలకు గురి చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనుమతి లేని నగదు ఉంది అన్న సమాచారం అందిన వెంటనే ఇన్ కం ట్యాక్స్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ వాహనాలను కూడా చెక్ చేసే అధికారం ఉన్నదని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా కలెక్టరేట్ లో 24/7 పని చేసే కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉందని అలాగే ఎలాంటి సమస్యలు ఎదురైనా కంట్రోల్ రూమ్ నెంబర్ 9666234383 ను సంప్రదించాలని సూచించారు. అందరు అధికారులు సమన్వయం తో తమకు అప్పగించిన ఎన్నికల విధులు తమకు అప్పగించిన మేరకు నిర్వర్తించాలని ఆదేశించారు.అనంతరం లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ డి. శ్రీనివాస్ లు మాట్లాడుతూ జోనల్ అధికారులకు, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ ఎస్ టి మరియు అసిస్టెంట్ ఎక్స్పెండిచర్స్ అబ్జర్వర్స్ లకు క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే అంశాల పైన పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ డి. శ్రీనివాస్, జిల్లా నోడల్ అధికారులు మనోజ్ కుమార్, వి. భాస్కర్, పి. నరేష్, రవి కుమార్, శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో హైడ్రామా...

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గృహ నిర్బంధంపై భగ్గుమన్న బిఆర్ఎస్..!

- సమ్మక్క - సారలమ్మ దర్శనానికి వెళ్తుండగా అడ్డగింత
- పోలీసుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం...
- వరంగల్ - కరీంనగర్ హైవే పై భారీ ధర్నా...
- రాస్తారోకోతో స్తంభించిన ట్రాఫిక్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:





కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో జరుగుతున్న సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని, ఆయన కుటుంబాన్ని పోలీసులు అడ్డుకోవడం నియోజకవర్గంలో తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపింది. గురువారం కేసీ క్యాంపులోని ఎమ్మెల్యే నివాసం నుంచి దళిత మహిళా సర్పంచ్ దాసరపు సరోజనతో కలిసి ఆయన జాతరకు బయలుదేరగా, కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు పోలీసులు వారిని నిలిపివేశారు.

**■రాస్తారోకోతో హోరెత్తిన రహదారి...**

ఎమ్మెల్యేను గృహ నిర్బంధం చేస్తున్నారన్న వార్త తెలియగానే బిఆర్ఎస్ శ్రేణులు భారీగా అక్కడికి చేరుకున్నారు. పోలీసుల తీరును నిరసిస్తూ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన అనుచరులతో కలిసి వరంగల్-కరీంనగర్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. దీనివల్ల సుమారు గంటపాటు వాహనాల రాకపోకలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

**■ పోలీసులతో తీవ్ర వాగ్వాదం...**

ఈ సందర్భంగా సిఐ సృజన్ రెడ్డికి, ఎమ్మెల్యేకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. " కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనానికి వెళ్తున్న నన్ను అడ్డుకునే హక్కు పోలీసులకు ఎక్కడిది...? నేను హిందువుగా నా దేవతను దర్శించుకోవడం తప్పా...?" అంటూ కౌశిక్ రెడ్డి పోలీసులను నిలదీశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్య అని, ప్రజాస్వామ్య విలువలని పోలీసులు కాలరాస్తున్నారని ఆయన మండిపడ్డారు. నా హక్కులను హరించే అధికారం సిపికి ఎవరు ఇచ్చారు...? పోలీసు జులుం నశించాలి" అంటూ బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేయడంతో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంది.

**■ చివరికి సడలిన ఆంక్షలు...**

పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు వెనక్కి తగ్గారు. ఎమ్మెల్యే తన కుటుంబ సభ్యులతో కలిసి కేవలం నాలుగు వాహనాల్లో వెళ్లడానికి పోలీసులు అనుమతించడంతో నిరసన విరమించారు. అనంతరం ఆయన వీణవంక జాతరకు బయలుదేరి వెళ్లడంతో గంటల తరబడి సాగిన ఉత్కంఠకు తెరపడింది. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, రవీందర్ రావు, చింత శ్రీనివాస్, కమలాపూర్ మండలం సీనియర్ బిఆర్ఎస్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారాయణ రావు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గద్దెలపైకి కొలువుదీరిన సమ్మక్క సారలమ్మలను దర్శించుక్కు ఎమ్మెల్యే

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో గురువారం సమ్మక్క, సారలమ్మల జాతర మహోత్సవం సందర్భంగా గద్దెల పై కొలువుతీరిన వానదేవతలకు మొక్కలను చెల్లించుకున్న అనంతరం స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అక్కడే కొలువై ఉన్న గోవిందరాజు,పగిడిద్ద రాజును ఎమ్మెల్యే విజయరమణా రావు దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, తెలుకుంట కమిటీ చైర్మన్ తొంటి బుచ్చయ్య,వైస్ చైర్మన్ చొప్పరి శేఖర్,చీమలపేట సర్పంచ్ లంక స్వామి,ఉప సర్పంచ్ తొంటి మధుకర్,గొట్టం హనుమంత రెడ్డి,బోట్ల వెంకటేష్,సొల్లు శ్యామ్,వార్డు సభ్యులు గుజ్జేటి కుమార్,మేకల శంకర్,తిరుపతి, గ్రామ ప్రజలు,కమిటీ సభ్యులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

